WWW.EPAPER.MAHAADAILY.COM

Follow: @ANNTELUGU

ANN తెలుగు

# మహా పత్రిక



ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

16-03-2025

## పినపాక అభివృద్ధికి

# సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం

200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్

విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు

02






## కొత్తగూడెంలో భారీ సంఖ్యలో

# మావోయిస్టుల లొంగుబాటు

## వివిధ కేడర్లకు చెందిన 64 మంది మావోలు

## మల్టీ జోన్ I ఐజిపి చంద్రశేఖర రెడ్డి




02

**భద్రాద్రికొత్తగూడెం,మహా:** ప్రభుత్వనిషేధితమావోయిస్టుపార్టీకి చెంది మావోయిస్టు పార్టీలో వివిధ కేడర్లలో ఉన్న(64) మంది సభ్యులు లొంగిపోయినట్లు మల్టీ జోన్1 ఐజిపి (ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్) చంద్రశేఖర రెడ్డి మీడియాకు తెలిపారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఐజిపి వివరాలను వెల్లడించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు మరియు 81, 141 సి ఆర్ పి ఎఫ్ బెటాలియన్, బెటాలియన్ అధికారుల సమక్షంలో వీరంతా లొంగిపోయినట్లు ఐజిపి వెల్లడించారు. ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి మరియు "ఆపరేషన్ చేయూత" కార్యక్రమం ద్వారా లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వ కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకుని, నక్సలిజాన్ని విడిచిపెట్టి ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని నిర్ణయించుకొని వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న (64) మంది మావోయిస్టు ఎసిఎం 1, పార్టీ సభ్యులు 10, ఆర్పీసి కమిటీ 09, ఆర్పీసి మిలిషియా19, ఆర్పీసి డి ఎ కె ఎం ఎస్ / కె ఎం ఎస్ 11, ఆర్పిసి సిఎన్ఎం06, మరియు ఆర్పీసి జిఆర్ డి 08 క్యాడర్లకు చెందిన మావోయిస్టులు లొంగిపోయినట్లు ఐజిపి వెల్లడించారు.

## ట్రాఫిక్ ఫ్రీ నగరంగా

09

# ఖమ్మంను తీర్చిదిద్దుదాం

### రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి



- **విశాలమైన రోడ్డులతో ప్రాంతం వేగవంతంగా అభివృద్ధి**
- **ఆగస్టు 15 నాటికి ఖమ్మం మీదుగా రాజమండ్రి గ్రీన్ ఫీల్డ్ హైవే పూర్తి**
- **సకాలంలో జాతీయ రహదారుల నిర్మాణం పూర్తి**
- **రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**ఖమ్మం, మహా:** ట్రాఫిక్ ఫ్రీ నగరంగా ఖమ్మంను తీర్చిదిద్దేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం కాల్వొడ్డులోని మున్నేరు నదిపై నిర్మిస్తున్న తీగల వంతెన నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి పరిశీలించారు. కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతి వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు.

## పెట్రోల్ బంక్ కు అక్రమంగా మట్టి రవాణా

- **అనుమతులు లేకుండా అక్రమ మట్టి వ్యాపారం**
- **ట్రాక్టర్ ట్రిప్పుకు రూ.500 నుండి రూ.700వసూళ్ళు..**



**మహా**, కూసుమంచి : రెవెన్యూ కార్యాలయానికి అతి కొద్ది దూరం.. జాతీయ రహదారి పక్కనే.. కూసుమంచి మండల కేంద్రంలో.. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో నూతనంగా పెట్రోల్ బంక్ నిర్మాణం చేస్తున్నారు.

09

# పినపాక అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం



**మణుగూరు, మహా :** తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశేష కృషి చేస్తున్నారని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. మారుమూల గిరిజన ప్రాంతమైన పినపాక నియోజకవర్గ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయడానికి సీఎం రూ. 200 కోట్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, విద్యా రంగ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి తీసుకుంటున్న నిర్ణయాలను ప్రశంసించారు. ప్రజా ప్రభుత్వ లక్ష్యం ప్రతి పేద ఇంటి బిడ్డకు ఉత్తమ విద్యను అందించడం అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిని ప్రత్యేకంగా కలసి, నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి వారి తీర్థ ప్రసాదాలను సీఎం కు అందజేశారు.

**విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు**

పినపాక నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించనున్నట్లు సీఎం హామీ ఇచ్చారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లను ఒకే ఛత్రచాయలోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్'గా రూపకల్పన చేస్తుందని వివరించారు. ఈ స్కూళ్లను 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మొత్తం రూ. 5000 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా పినపాక నియోజకవర్గానికి రూ. 200 కోట్ల నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని వివరించారు.

**పినపాక విద్యార్థులకు బహుముఖ ప్రగతి అవకాశం**

ఈ రెసిడెన్షియల్ స్కూల్ ద్వారా పినపాక విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆధునిక సౌకర్యాలతో కూడిన పాఠశాలలు నిర్మించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో ఉన్న యువతకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అభినందించారు.

**అభివృద్ధి నిధుల కోసం నిరంతర కృషి**

నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు సాధించేందుకు తాను కృషి చేస్తానని ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు తెలిపారు. ముఖ్యమంత్రి చేపడుతున్న ప్రజా అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకు చేరుస్తూ, మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయించేందుకు తనవంతు కృషి కొనసాగిస్తానని పేర్కొన్నారు.

## కొత్తగూడెంలో భారీ సంఖ్యలో

# మావోయిస్టుల లొంగుబాటు




**భద్రాద్రి కొత్తగూడెం , మహా:** ప్రభుత్వ నిషేదిత మావోయిస్టు పార్టీకి చెంది మావోయిస్టు పార్టీలో వివిధ కేడర్లలో ఉన్న(64) మంది సభ్యులు లొంగిపోయినట్లు మల్టీ జోన్ 1 ఐజిపి (ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్) చంద్రశేఖర రెడ్డి మీడియాకు తెలిపారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఐజిపి వివరాలను వెల్లడించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు మరియు 81, 141 సి ఆర్ పి ఎఫ్ బెటాలియన్, బెటాలియన్ అధికారుల సమక్షంలో వీరంతా లొంగిపోయినట్లు ఐజిపి వెల్లడించారు. ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి మరియు "ఆపరేషన్ చేయూత" కార్యక్రమం ద్వారా లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వ కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకుని, నక్సలిజాన్ని విడిచిపెట్టి ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని నిర్ణయించుకొని వివిధ క్యాడర్లలో పని చేస్తున్న (64) మంది మావోయిస్టు ఎసిఎం 1, పార్టీ సభ్యులు 10, ఆర్పీసి కమిటీ 09, ఆర్పీసి మిలిషియా 19, ఆర్పీసి డి ఎ కె ఎం ఎస్ /కె ఎం ఎస్ 11, ఆర్పిసి సిఎన్ఎం 06, మరియు ఆర్పీసి జిఆర్ డి 08 క్యాడర్లకు చెందిన మావోయిస్టులు లొంగిపోయినట్లు ఐజిపి వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు అందిస్తున్న పునరావాస సౌకర్యాలకు ఆకర్షితులై వివిధ కేడర్లలో ఉన్నవారు తమ ఆయుధాలను విడిచిపెట్టి పోలీసుల ఎదుట లొంగిపోవడం జరుగుతుందని, గడిచిన రెండున్నర నెలల కాలంలో వీరితో కలిపి 122 మంది నిషేధిత మావోయిస్టు పార్టీ సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు ఎదుట లొంగిపోవడం జరిగిందని ఐజిపి తెలిపారు. లొంగిపోయిన అనంతరం వారికి ప్రభుత్వం తరపున అందాల్సిన ప్రతిఫలాలను కూడా తక్షణమే అందేలా తెలంగాణ ప్రభుత్వం తరపున పోలీస్ శాఖ కృషి చేస్తున్న విషయాన్ని గ్రహించి భద్రాద్రి కొత్తగూడెంలో లొంగిపోవడం జరుగుతుందని ఐజిపి తెలిపారు . ఇప్పటివరకు తెలంగాణ ప్రభుత్వం అందించే సౌకర్యాలను పొందుతూ, తమ కుటుంబ సభ్యులతో కలిసి లొంగిపోయిన వారు ప్రశాంత జీవనాన్ని గడుపుతున్నారని, ఈ సంవత్సరంలో ఇప్పటివరకు వివిధ క్యాడర్లలో పనిచేసిన 122 మంది మావోయిస్టులు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగిందని, అందులో డి వి సి ఎం 01, ఎసిఎంఎస్ 04, పార్టీ సభ్యులు 14, పి సి సిఎం ఎస్ 02, మిలిషియా సభ్యులు 44 పనిచేస్తూ లొంగిపోయారు. గత కొంతకాలంగా నిషేదిత సిపిఐ మావోయిస్ట్ పార్టీ ఆదివాసీ ప్రజలలో ఆదరణ, నమ్మకం కోల్పోయి కాలం చెల్లిన సిద్ధాంతాలతో పాటుగా, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటూ, ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని భావించి అమాయకపు ఆదివాసీప్మ ప్రజలు జీవనం సాగించడానికి నిత్యం సంచరించే ప్రదేశాలలో మందుపాతరలను అమర్చుతూ వారిని భయబ్రాంతులకు గురిచేస్తున్నారని ఐజిపి వెల్లడించారు. ఇటీవల కాలంలో ఒక ఆదివాసీ మహిళ మావోయిస్టులు అమర్చిన మందు పాతర పేలి తన కాలును కోల్పోవడం కూడా జరిగిందని, మావోయిస్టు పార్టీ నాయకుల దుశ్చర్యలతో ఆదివాసీ ప్రజలు కనీస సౌకర్యాలు అందక చాలా ఇబ్బందులు పడుతున్నారని ఐజిపి ఆవేదన వ్యక్తం చేశారు. లొంగిపోయి సాదారణ జీవనం గడపాలనుకునే పార్టీ సభ్యులు వారి కుటుంబ సభ్యుల ద్వారా గాని లేక స్వయంగా గాని, తమ దగ్గరలో గల పోలీస్ స్టేషన్లో లేదా జిల్లా ఉన్నతాధికారుల వద్ద గాని సంప్రదించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. లొంగిపోయిన దళ సభ్యులకు జీవనోపాధి, పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరుపున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అంధించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఐజిపి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ బిరుదురాజు రోహిత్ రాజు, సి ఆర్ పి ఎఫ్ అధికారులు, జిల్లాకు సంబంధించిన పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు .

## ఇల్లందు మండలంలో బెస్ట్ స్కూల్ గా ఎంపికైన ఎం పి పి ఎస్ ముత్తారపుకట్ట పాఠశాల



**ఇల్లెందు ,మహా:** ఇల్లందు మండల విద్యా వనరుల కేంద్రంలో (ఎం ఆర్ సి) ఎం ఈ ఓ టి వి ఆర్ ఎన్ స్వామి అధ్యక్షతన మండలంలోని కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయులు సభ్యులుగా ఏర్పాటు చేసిన ఎంపిక కమిటీ ఎం పై పి ఎస్ ముత్తారపుకట్ట పాఠశాలను ఇల్లందు మండలంలో ఉత్తమ పాఠశాలగా ఎంపిక చేసారు. జిల్లా స్థాయి ఎంపిక కోసం జిల్లా అధికారులకు ప్రతిపాదనలుపంపారు. ఇటీవల కాలంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మండలంలో వివిధ పాఠశాలలను సందర్శించిన నేపథ్యంలో జిల్లా అధికారులు నిర్ణయించిన ఏడు అంశాలను పరిగణనలోకి తీసుకుని వివిధ పాఠశాలలను సందర్శించడం జరిగింది. పాఠశాల సందర్శన సందర్భంలో పరిశీలించిన 7 అంశాల ఆధారంగా ఉత్తమ పాఠశాలగా ఎం పి పి ఎస్ ముత్తారపుకట్టను ప్రకటించడం జరిగింది.మండల విద్యాశాఖ అధికారి స్వామి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లలిత, వివిధ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఎఫ్.ఎల్ ఎన్ బాలమేళా ఆర్ పి లు ముత్తారపుకట్ట పాఠశాల హెచ్ ఎమ్ కబ్బాకుల రవి, ఉపాధ్యాయులు ఆరెం రవి కుమార్ లను అభినందించారు.

### డిప్లొమా కోర్సులలో ప్రవేశాలకు

# దరఖాస్తులు సమర్పించాలి

**చేనేత, జౌళి శాఖ ఏడి విజయలక్ష్మి**

**ఖమ్మం, మహా:** తెలంగాణ రాష్ట్రంలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లుమ్ టెక్నాలజి హైదరాబాదు నందు నూతనంగా మంజూరు కాబడిన చేనేత, టెక్స్ టైల్ టెక్నాలజీ డిప్లొమా కోర్స్ లో 202526సంవత్సరానికి గాను మొదటి సంవత్సరం 60 సీట్లకు ప్రవేశం కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు ఎం. విజయలక్ష్మి తెలిపారు. కోర్సు ఆరు సెమిస్టర్లతో 3 సంవత్సరాల కాల వ్యవధి కలిగి ఉంటుందని, ఈ కోర్సులో శిక్షణ కోరే అభ్యర్థులు 10వ తరగతి, తత్సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై, 2025 జూలై 1 నాటికి బి.సి., జనరల్ కేటగిరిలకు 23 సంవత్సరాలు, షెడ్యుల్ కులాలు, తెగల వారికి 25 సంవత్సరాల వయస్సు వరకు ఉండాలని తెలిపారు. కోర్సు చదువుటకు ఆసక్తి, అర్హత గల జిల్లాలోని అభ్యర్థులు 2025 ఏప్రిల్ మొదటి వారంలోగా హైదరాబాదులోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యునివర్సిటి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని, ఇతర వివరాలకు హిమజా కుమార్, ఓ.ఎస్.డి, సెల్ నెంబర్. 9030079242 నందు సంప్రదించాలని సహాయ సంచాలకులు పేర్కొన్నారు.

## ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు శాంతియుతంగా నిర్వహించబడ్డాయి. శనివారం ద్వితీయ సంవత్సరం గణితం IIబి, జంతుశాస్త్రం II, చరిత్ర II పరీక్షలు నిర్వహించబడ్డాయి. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛిత సంఘటనలు చోటుచేసుకోలేదు. ప్రశ్నాపత్రాల కొరత లేదని, ఒఎంఆర్ షీట్ల వినియోగం కూడా అవసరం పడలేదని డీ ఈ సి తెలిపింది. పరీక్షల సమయాన్ని ఎక్కడా ఆలస్యం చేయకుండా నిబంధనల ప్రకారమే నిర్వహించారని పేర్కొంది. 15948 మంది విద్యార్థులకు 13827 మంది జనరల్ విద్యార్థులు కాగా, 2121 మంది వృత్తి పర విద్యార్థులు. పరీక్షకు హాజరైన వారి సంఖ్య 15611 కాగా, 337 మంది గైర్హాజరయ్యారు. పరీక్షల్లో ఏ ఒక్కరిపై కూడా మాలప్రాక్టీసు కేసులు నమోదు కాలేదు. 40 పరీక్షా కేంద్రాలను హై పవర్ కమిటీ , జిల్లా పరీక్షల కమిటీ , ఫ్లైయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు సందర్శించాయి. వచ్చే రోజు పరీక్షల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు స్పష్టం చేసింది.

# హిందు స్మశాన వాటికకు

## గౌసుద్దీన్ మోటర్ వితరణ



**కారేపల్లి, మహా:** కారేపల్లి హిందు స్మశాన వాటికకు ముస్లిం అయిన బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు షేక్ గౌసుద్దీన్ సబ్ మెర్సిబుల్ మోటర్ పంపును వితరణచేశారు. హిందు స్మశాన వాటికలో నీటి సౌకర్యం కోసం హిందు సోదరులు ఇబ్బందులను గమనించిన గౌసుద్దీన్ రూ.25 వేల విలువైన సబ్‌మెర్సిబుల్ పంపు సెట్ ను గ్రామ పెద్దలను అందజేసారు. గౌసుద్దీన్ గ్రామంలో అనేక సేవా కార్యక్రమలను నిర్వహిస్తూ గ్రామస్తుల మన్నలను అందుకుంటున్నారు. కరోనా సమయంలో పేదవాడి ప్రతి ఇంటికి నిత్యావసర వస్తువులను అందించిన గౌసుద్దీన్అదే సేవాతర్పరతు కొనసాగిస్తున్నారు. హిందు, ముస్లిం, క్రిష్టియన్ సోదరుల పండుగలకు పేదలకు దుస్తులు, నిత్యావసర వస్తువులను అందించి తన మంచి మనస్సును చాటుకుంటున్నారు. ప్రజల ఆశీర్వాదం ఉంటే మరింత సేవలు అందిస్తానని గౌసుద్గీన్ తెలిపారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు జడల వెంకటేశ్వర్లు గ్రామ పెద్దలు తురక నారాయణ, డొంకెన రవీందర్, తురక రాంబాబు, కేతిమాల శ్రీను, జూపల్లి వెంకన్న, గడ్డం కోటి, అక్కుల శ్రీను, షేక్ జహీర్, అరెల్లి రాజలింగం, మనికొండ సత్యం, గంగరబోయిన వెంకన్న, మురళి, తురక సాంబ, చింతల సంపత్, కేసగాని రామారావు, జంగా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులంతా ఆత్మ విశ్వాసంతో

# ఆంగ్లంలో మాట్లాడాలి

- విద్యార్థులు ఆంగ్లంపై మొహమాటం వీడాలి
- తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపాలి
- నిర్విరామ కృషితోనే ఉత్తమ ఫలితాలు సాధ్యం అవుతాయి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్






**కొణిజర్ల, మహా:** విద్యార్థులు మొహమాటం వీడి, ఆత్మ విశ్వాసంతో అనర్గళంగా ఆంగ్లంలో మాట్లాడాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం కొణిజర్ల మండలం పెద్ద మునగాల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో వుయ్ కెన్ లెర్న్ ఇంగ్లీష్ కార్యక్రమంపై నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న తర్వాత ఇక్కడ పాఠశాలలో వుయ్ కెన్ లెర్న్ ఇంగ్లీష్ ప్రారంభించడం, 3 నెలల కాలంలో విద్యార్థులలో మంచి మార్పును ఉపాధ్యాయులు సాధించడం చాలా గర్వంగా ఉందని అన్నారు. మన జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులంతా ఆత్మ విశ్వాసంతో అనర్గళంగా ఆంగ్లం మాట్లాడే విధంగా తయారు చేయాలనే లక్ష్యంతో జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం రూపోందించామని అన్నారు. చిన్నతనంలో పాఠశాలలో గ్రామర్ తో సహా ఆంగ్లం నేర్పేవారని, ప్రస్తుతం పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని, ఆంగ్లంపై ఉండే భయం పిల్లల్లో తొలగించేలా చర్యలు చేపట్టామని అన్నారు. మన దగ్గర ఉన్న క్షమత ఇతరులకు కమ్యునికేట్ చేసేందుకు సాధనంగా ఆంగ్లం ఉపయోగపడుతుందని అన్నారు. ఆంగ్లం మాట్లాడటంలో 3 నెలల కాలంలో



విద్యార్థులలో మంచి మార్పు కనిపించిందని అన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు బాగా పని చేస్తున్నారని కలెక్టర్ ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలంతా మన పిల్లలు అనే దృక్పథంతో జిల్లా విద్యా శాఖ, ఉపాధ్యాయులు, జిల్లా యంత్రాంగం పని చేస్తుందని అన్నారు. పిల్లలకు మంచి విద్య అందించడమే ప్రభుత్వం యొక్క అత్యంత ప్రధాన కర్తవ్యమని అన్నారు. తల్లిదండ్రులకు వివిధ కారణాల వల్ల చదివే అవకాశం లభించలేదని, పిల్లలు పెద్ద స్థాయిలో ఉండాలని ఆశించి తల్లిదండ్రులు తమ పిల్లలను చదివిస్తున్నారని, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ పిల్లలు బాగా చదువుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని కలెక్టర్ విద్యార్థులను కోరారు. పోలీస్, టీచర్, డాక్టర్, శాస్త్రవేత్త, కలెక్టర్ వంటి గొప్ప స్థాయికి ఎదగాలని అన్నారు. ఒక బుక్ లో మన లక్ష్యాన్ని రాసుకోవాలని, ప్రతి రోజూ ఆ లక్ష్యాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. మన లక్ష్యం దిశగా రోజు వారి కృషి చేస్తేనే ఫలితం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఒక రోజులోనే ఏది సాధ్యం కాదని , రెగ్యులర్ గా చదివితే ఫలితాలు వస్తాయని అన్నారు. మనకు ఆంగ్లం ఒక రోజులోనే రాదని, భయం, మొహమాటం లేకుండా ఇతరులతో, ఫ్రెండ్స్ తోటి మాట్లాడటం ప్రారంభించాలని, తప్పులను సరి చేసుకుంటూ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజూ కొంత సమయం ఆంగ్ల కథ పుస్తకాలు చదవాలని కలెక్టర్ అన్నారు. పాఠశాల సిలబస్ లో స్పోకెన్ ఇంగ్లీష్ లేకపోయినా ఉపాధ్యాయులు మన కోసం ప్రత్యేకంగా కృషి చేస్తూ నేర్పిస్తున్నారని, అదే విధంగా మన జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగిన తర్వాత మరో 10 మందికి మనం సహాయం చేయాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు అద్భుతంగా పని చేస్తున్నాయని, ప్రభుత్వ విద్యా సంస్థలు మా పిల్లలు బాగుండాలి అనే సంకల్పంతో నడుస్తున్నాయని, తల్లి దండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను పంపాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా వచ్చిన విద్యార్థుల తల్లి దండ్రులతో సమస్యలు, ఇంకనూ చేపట్టాల్సినసౌకర్యాల గురించి అడిగారు. పేరెంట్స్, టీచర్స్ సమావేశాలకు ఖచ్చితంగా హాజరుకావాలని, పిల్లల చదువుపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, మండల విద్యాధికారి అబ్రహం, అకడమిక్ మానిటరింగ్ అధికారి కె. రవి కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, ఇంచార్జ్ తహసీల్దార్ జి. రాము, టీచర్లు, ఎన్.జి.ఓ. ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# శానిటేషన్, అభివృద్ధి పనులపై కమిషనర్ సమీక్ష

**ఖమ్మం నగరంలో అభిలాష్ అగస్త్య కమిషనర్ పర్యటన**



**ఖమ్మం , మహా:** ఖమ్మం నగరంలో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ చర్యలను సమీక్షించేందుకు నగరపాలక సంస్థ కమిషనర్ అభిలాష్ అలస్య ప్రత్యేకంగా పర్యటించారు. 35వ డివిజన్‌లో శానిటేషన్, ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో కలిసి కమిషనర్ సమీక్ష నిర్వహించి, పరిశుభ్రతా ప్రమాణాల అమలుపై ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా నగరంలోని ప్రధాన రహదారుల వెంట చెత్త పేరుకుపోవడం, ఖాళీ ప్రదేశాల్లో పిచ్చిమొక్కలు విపరీతంగా పెరగడం, మురుగు నీరు నిల్వ ఉండటం వంటి సమస్యలను గుర్తించారు. తక్షణమే ఆయా ప్రాంతాలను శుభ్రపరచాలని, చెత్తను పూర్తిగా తొలగించి, పచ్చదనాన్ని పెంపొందించేలా మొక్కలు నాటాలని సూచించారు. "పరిశుభ్రత విషయంలో ఎలాంటి రాజీపడకూడదు. ప్రతి వీధి, ప్రతి మూలలో పరిశుభ్రత ఉండేలా చర్యలు తీసుకోవాలి. ప్రజలు సహకరించి, శుభ్రతను తమ బాధ్యతగా భావించాలి" అని కమిషనర్ స్పష్టం చేశారు. నగర పరిశుభ్రత లక్ష్యాలను సాధించేందుకు శానిటేషన్ కార్మికుల సంఖ్యను పెంచాలని, శుభ్రతా పనులను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆధునిక పద్ధతులను అమలు చేయాలని సూచించారు. 35వ డివిజన్‌లో నిర్మాణంలో ఉన్న పార్కును సందర్శించిన కమిషనర్, దాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు అధికారులతో చర్చించారు. పార్క్ అభివృద్ధికి సంబంధించి వాకింగ్ ట్రాక్‌లు, కూర్చోవడానికి బెంచీలు, లైటింగ్ సౌకర్యాలు, పిల్లల ఆటస్థలాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఖమ్మం నగరంలోని కాలవ ఒడ్డున ఉన్న స్మశాన వాటికను కమిషనర్ పరిశీలించి, అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ప్రజలకు తగిన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయా లేదా అన్నదాన్ని పరిశీలించి, అవసరమైన మార్పులు చేపట్టాల్సిన అంశాలను గుర్తించారు.



# ఎమ్మార్పీఎస్ నిరవదిక దీక్షకు బీజేపీ సంఘీభావం

**చింతకాని, మహా:** చింతకాని మండలంలో ఐదు రోజులుగా కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ నిరసన దీక్ష.. ఈ సందర్భంగా ఎంఎస్పి మండల అధ్యక్షుడు కట్ట వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి రవీంద్ర మాదిగ ,ఎంఎస్పి మండల ఉపాధ్యక్షుడు కొమ్ము జానరాజు మాదిగ బీజేపీ మండల అధ్యక్షులు కొండా గోపి మాట్లాడుతూ మాదిగలను చిన్న చూపు చూస్తూ కేంద్ర ప్రభుత్వం వర్గీకరణకు సానుకూలంగా సుప్రీంకోర్టు ద్వారా తీర్పు వచ్చినా కూడా ఆర్డినెన్స్ తెచ్చి ఎస్సీ వర్గీకరణ చేయకుండా ఉద్యోగ ఫలితాలను విడుదల చేస్తున్నటువంటి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వన్ని రేవంత్ రెడ్డి గారిని హెచ్చరిస్తూ గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 ఫలితాలను విడుదల చేయొద్దని కొద్ది కాలం పాటు వాయిదా వేయాలని... వర్గీకరణ తర్వాతే ఉద్యోగ నియమాకాలు చేపట్టాలి అని మాదిగ మరియు ఉప కులాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తూ మండల తహసిల్దార్ గారికి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిర్రా ఉపేందర్ మాదిగ, మండల అధికార ప్రతినిధి చాట్ల రాజేష్ మాదిగ , మండల ప్రచార కార్యదర్శి కుక్కల దిలీప్ మాదిగ , దక్కల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు అంతాటి రమేష్, పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని వితరణ చేసిన అంజన్న

**ధన్యవాదాలు తెలిపిన ఉపాధ్యాయులు, విద్యార్థులు**





**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని ఆ స్కూల్ పూర్వ విద్యార్థి, సీనియర్ జర్నలిస్ట్ పెంద్ర అంజయ్య స్వంత ఖర్చులతో అందజేశారు. శనివారం పాఠశాల ఆవరణంలో జరిగిన కార్యక్రమానికి హాజరైన పెంద్ర అంజయ్య విద్యార్థులకు పరీక్షసామాగ్రిని వితరణ చేయగా హాజరైన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తుమ్మా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పంపిణి చేశారు. పెంద్ర అంజయ్య గత పదేళ్ళుగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణి చేస్తున్నారు. అలాగే గత కొద్ది రోజుల క్రితం పాఠశాల విద్యార్థులందరికి ప్లేట్లు వితరణ చేయగా ఉన్నతగా చదువుతున్న విద్యార్థులకు ఆర్థిక చేయూతను అందించారు. అనాథ పిల్లలకు చదువు చెప్పిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు తుమ్మా శ్రీనివాస్ మాట్లాడుతూ జీళ్ళచెరువు పాఠశాల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థులు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందజేస్తున్నారని అన్నారు. పాఠశాల కోసం కానీ, విద్యార్థుల కోసం ఏదైనా సహాయం కావాలని అడిగితే తక్షణమే స్పందించి సహాయం చేయడంలో పెంద్ర అంజయ్య ముందుంటారని అన్నారు. విద్యార్థులు మంచి రిజల్ట్ తీసుకోస్తారనే నమ్మకం ఉందన్నారు. పెంద్ర అంజయ్య మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ తన వంతు కృషి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి, జర్నలిస్ట్ కొండా శ్రీనివాస్ రావు, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, ఉపాధ్యాయలు జి. మల్లయ్య, కె. చంద్రశేఖర్, ఎన్. నర్సింహారావు, కె. కృష్ణయ్య, వై పద్మజ, అరుణ, నిరజ, సుధారాణి, తదితరులు పాల్గొన్నారు

# చేపల పెంపకం కోసం వ్యర్థాలు వేయకండి...!

- దండం పెట్టి వేడుకుంటున్న...అర్థం చేసుకోండి
- సోసైటీ ఉపాధ్యాక్షుడు రాధాకృష్ణమూర్తి వీడియో వైరల్



**నేలకొండపల్లి, మహా:** ఖమ్మం జిల్లాలో కుంటలు, చెరువుల లో చేపల పెంపకం కోసం వ్యాపారులు చికెన్ వ్యర్థాలు వేయకండి... ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని దండం పెట్టి వేడుకుంటున్నానని... సోసైటీ ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణ మూర్తి వీడియో విడుదల చేశారు. ఆ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతుంది.... వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి ఓ వీడియో ను శుక్రవారం విడుదల చేశారు. చేపల పెంపకం కోసం కొంత మంది వివిధ రకాల వ్యర్థాలు ఆహారంగా వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తరుణంలో నాన్వెజ్ లో కల్తీ లేకుండా ఉన్నది చేపలు మాత్రమేని పేర్కొన్నారు. కానీ ఆ చేపల పెంపకం లో కూడ మోసాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యర్థాలు వేయటం వలన ప్రజల ఆరోగ్యాలు పూర్తిగా దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. మీ స్వార్థం కోసం..వ్యాపారాల కోసం ప్రజల ప్రాణాలతోచెలగాటం ఆడోద్దని అన్నారు. చేపల పెంపకం ద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉండాలి తప్ప...అనారోగ్యం బారిన పడకూడదని అన్నారు. వ్యాపారులకు చేతులు జోడించి వేడుకుంటున్నా... వ్యర్థాలు వేయకుండా వ్యాపారం చేసుకోవాలని కోరుతూ... చేసిన వీడియో వైరల్ గా మారింది.

# విద్యార్థులకు జ్యోతిర్మయి పౌండేషన్ పరీక్ష సామాగ్రి పంపిణీ



**కారేపల్లి, మహా:** జ్యోతిర్మయి పౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం కారేపల్లి మండల పరిధిలోని పేరుపల్లి హైస్కూల్ పదోతరగతి పరీక్ష సామాగ్రిని అందజేశారు. పౌండేషన్ వ్యవస్థాపకురాలు గుగులోతు జ్యోతిర్మయి చేతుల మీదుగా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,పెన్నులు పెన్సిల్లు పంపిణీ చేశారు. దీంతో పాటు విద్యార్థులకు ఒక రోజు అల్పాహారాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జ్యోతిర్మయి మాట్లాడుతూ .గ్రామీణ ప్రాంతాలలో విద్యనభ్యసించిన పిల్లలకు మంచి భవిష్యత్తు ఉందన్నారు. పదో తరగతి అనంతరం ఉన్నత విద్యలను అభ్యసించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందాలని ఆకాంక్షించారు. పట్టుదలతో చదివి పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రామకఅష్ణ, ఉపాధ్యాయులు అజ్మీర వీరు నాయక్, రాములు, దేశ్య, రాంబాయి, ఫౌండేషన్ సభ్యులు నవీన్, రమ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.




# సైలో బంకర్ తొలగించేందుకు

## 34 రోజుల నిరాహార దీక్షకు ముగింపు

- **ప్రభుత్వ హామీతో దీక్ష విరమణ**
- **సమస్య పరిష్కారానికి మార్గం సుగమం**

**సత్తుపల్లి రూరల్, మహా:** సత్తుపల్లి మండలం, కిష్టారం గ్రామం.. సింగరేణి సంస్థ ఏర్పాటు చేసిన సైలో బంకర్‌ను పూర్తిగా తొలగించాలనే డిమాండ్‌తో కిష్టారం గ్రామ ప్రజలు 34 రోజులుగా నడి రోడ్డు మీదే రిలే నిరాహార దీక్ష కొనసాగించారు. ఎండ, వాన, రాత్రి పగలు అనే తేడా లేకుండా తమ హక్కుల కోసం పోరాడిన గ్రామస్తులకు ఎట్టకేలకు న్యాయం కావొచ్చన్న ఆశ చిగురించింది. ప్రభుత్వం, సింగరేణి సంస్థలతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో గ్రామ ప్రజలు దీక్ష విరమించారు.

**ప్రభుత్వ హామీతో దీక్ష విరమణ**

ఈ సమస్య పరిష్కారానికి ఖమ్మం జిల్లా మంత్రులు బట్టి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం జిల్లా ఎంపీ రఘురాం రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ నడుం బిగించారు. ప్రభుత్వంతో పాటు, సింగరేణి సంస్థ అధికారులతో చర్చించి, అందరికీ ఆమోదయోగ్య



మైన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ హామీ అనంతరం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ స్వయంగా నిరాహార దీక్ష చేస్తున్న వారికి నిమ్మరసం అందించి దీక్షను విరమింపచేశారు.

**గత ఎమ్మెల్యేపై గ్రామస్థుల ఆవేదన**

దీక్ష విరమించిన కిష్టారం గ్రామ ప్రజలు తమ బాధను బయటపెట్టారు. "34 రోజులుగా ఎండలో నడి రోడ్డుపై పోరాటం చేస్తుంటే, గత ఎమ్మెల్యే ఒక్క రోజు కూడా మా దగ్గరకు రాలేదు. రెండు సార్లు ఆయనకు ఓటు వేసి మోసపోయాం" అని బహిరంగంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో, ప్రస్తుత ఎమ్మెల్యే మట్టా రాగమయి గ్రామ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు. "తుమ్మల గారి హామీ, మట్టా రాగమయి గారి భరోసాతోనే దీక్షను విరమిస్తున్నాం" అని వారు తెలిపారు. సంగరేణి బంకర్ తొలగింపుకు పోరాడిన డాక్టర్ మట్టా దయానంద్‌కు కృతజ్ఞతలు చెబుతూ, "మీ అండదండలతో మా హక్కు సాధించగలిగాం" అంటూ ఆయనకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

**సమస్య పరిష్కారానికి మార్గం సుగమం**

ఈ పరిణామంతో కిష్టారం గ్రామ సమస్యకు త్వరలో పరిష్కారం లభించనుందని గ్రామస్థులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే సింగరేణి బంకర్ తొలగింపు ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశముంది. ప్రజల కష్టాన్ని పట్టించుకునే నాయకత్వం ఉండగానే, ప్రజాస్వామ్యంలో న్యాయం సాధ్యమవుతుందని ఈ ఘటన మరోసారి రుజువు చేసింది.

# పంచాయతీ వర్కర్స్ వేతనాలు చెల్లించాలి

**తహశీల్ కార్యాలయం వద్ద ధర్నా**

**నేలకొండపల్లి, మహా :** పంచాయతీ వర్కర్స్ వేతనాలు వెంటనే చెల్లించాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు డిమాండ్ చేశారు. పంచాయతీ వర్కర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రగతి శీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తహశీల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. వివిధ డిమాండ్ల తో కూడిన వినతి పత్రం ను తహశీల్దార్ కు అందిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటూ కార్మికుల కడుపు మాడస్తుందని అన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరారు. లేని పక్షంలో ఆందోళన లు తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు మామిడి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షుడు చిర్రా ప్రవీణ్, తోట సైదులు, జార్జి, అక్బర్, రహిముతుల్లా, అమరావతి, ఉదయమ్మ, సాలమ్మ, విజయ, మార్తమ్మ, బాబు, గోపి, బలరాం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కోతలు లేకుండా విద్యుత్ సరఫరా






**నేలకొండపల్లి, మహా:** జిల్లాలో విద్యుత్ కోతలు లేకుండా నిరంతరం సరఫరా అందించే లక్ష్యం తో ముందుకు సాగుతున్నట్లు విద్యుత్ సంస్థ ఎస్.ఈ. ఇనుగుర్తి శ్రీనివాసచారీ పేర్కొన్నారు. మండలం లోని కోనాయిగూడెం లో నూతనంగా నిర్మించనున్న విద్యుత్ సబ్‌స్టేషన్ స్థలం ను శనివారం పరిశీలించారు. అనంతరం నేలకొండపల్లి లోని కార్యాలయంలో అధికారులు, సిబ్బంది తో సమీక్ష సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... జిల్లాలో 36 విద్యుత్ సబ్ స్టేషన్లకు ఇంటర్ లింక్ సేవలు అందించనున్నట్లు తెలిపారు. వాటిలో ఇప్పటి వరకు 11 సబస్టేషన్ లలో సేవలు ప్రారంభించినట్లు తెలిపారు. మిగతా వాటిని మే నాటికి పూర్తి స్థాయిలో అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కొత్తగా 7 విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరైన్నట్లు తెలిపారు. సీఎండీ వరుణ్ రెడ్డి ఆలోచన మేరకు ముందస్తు ప్రణాళికలను రూపొందించినట్లు తెలిషారు. విద్యుత్ లోడ్ సామార్థ్యం ను పెంచేందుకు ప్రతీ సబ్బ్ స్టేషన్ లో అదనపు ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో 767 సబ్ స్టేషన్లలో ఓవర్లోడు ను గుర్తించి...ఇప్పటి వరకు 250 చోట్ల ట్రాన్స్ ఫార్మర్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని విద్యుత్ ను మూడు కేటగిరి గా విభజించినట్లు తెలిపారు. 24 గంటలు నిరంతరం సరఫరా ను చేయటం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం, వైరా, మధిర కేంద్రాలలో విద్యుత్ సంస్థ ప్రత్యేక మొబైల్ వాహానాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో కోటాకు మించి విద్యుత్ ను వాడుతున్నట్లు తెలిపారు. అయినప్పటికీ వేసవి లో డిమాండ్ కు తగ్గట్టుగా అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ సమస్యలను తెలియచేసేందుకు సంస్థ ప్రత్యేకంగా యాప్ ను ఏర్పాటు చే సినట్లు తెలిపారు. అదే విధంగా టోల్ఫ్రీ 1912 ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. కావునా వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న 1434 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను త్వరలోనే అందించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 2.54 లక్షల మంది గృహాజ్యోతి ని వినియోగించుకుంటున్నారని అన్నారు. వీరికి రూ.40.55 కోట సబ్సీడీ పొందారని పేర్కొన్నారు. కనెక్షన్లను త్వరలోనే అందించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 2,54 లక్షల మంది గృహాజ్యోతి ని వినియోగించుకుంటున్నారని అన్నారు. వీరికి రూ.40.55 కోట్ల సబ్సీడీ పొందారని పేర్కొన్నారు. వినియోగదారుల కు సిబ్బంది మర్యాద ఇవ్వాలని.. వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని అన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా సిబ్బంది అప్రమతంగా ఉండాలి..తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సంస్థ డీఈఈ లు చింతమళ్ల నాగేశ్వరరావు, హిరాలాల్, నేలకొండపల్లి ఏఈ కె.రామారావు, రాజేశ్వరపురం ఏఈ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# జబర్దస్త్ కళాకారులనుఅభినందించిన ఎమ్మెల్యే జారె



**అశ్వారావుపేట, దమ్మపేట, మహా:** శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహ జగదాంబసమేత జయలింగేశ్వర స్వామి వారి తిరునాళ్ల మహోత్సవాలు నాచారం గ్రామంలో వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి ప్రత్యేక ఈవెంట్ నిర్వహించడానికి వచ్చిన ఈటీవీ జబర్దస్త్ షో కళాకారులను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సన్మానించారు. కళాకారులకు ఆలయ కమిటీ ద్వారా జ్ఞాపికలు అందజేస్తూ, వారిని ప్రత్యేకంగా అభినందించిన ఆయన, ప్రజలను అలరించే వినోదాత్మక ప్రదర్శనలు వీరు అందిస్తున్న తీరు ప్రశంసనీయం అన్నారు. ఈ సందర్భంగా, మహోత్సవాల వైభవాన్ని మరింత పెంచిన జబర్దస్త్ టీమ్‌కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మహా పత్రిక

ANN తెలుగు

# ప్రభుత్వానికే పంగనామాలు..!

## అక్షరాల 230 కోట్ల పన్ను ఎగనామం

- శ్రీ చైతన్య అక్రమాలతో విద్యా రంగానికి ముప్పు
- పన్ను ఎగనామంలో అధికారుల వాటా ఎంత
- ఫీజుల కోసం విద్యార్థులపై అమానుష హింస
- విద్యను వ్యాపారంగా మార్చిన యాజమాన్యం
- ఆత్మహత్యల ముసుగులో దాగిన దారుణ నిజాలు
- విద్యాశాఖ అధికారులపై విచారణకు రంగం సిద్ధం




**ఖమ్మం, మహా:** విద్య అనేది సమాజ అభివృద్ధికి ప్రధాన హేతువు. కానీ, శ్రీ చైతన్య వంటి ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి, కోటీశ్వరులుగా మారిపోతున్నాయి. తల్లిదండ్రుల నష్టపరిచే విధంగా ఫీజులను పెంచుతూ, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ, ప్రభుత్వాన్ని లక్షలాది రూపాయల పన్ను మోసగిస్తున్నాయి. ఇన్‌కమ్ ట్యాక్స్ (ఐటీ) శాఖ ఇటీవల నిర్వహించిన తనిఖీల్లో శ్రీ చైతన్య సంస్థ రూ.230 కోట్లు పన్ను ఎగ్గొట్టినట్లు తేలింది. విద్యార్థుల నుంచి వసూలు చేసిన డబ్బును అక్రమ ఆస్తుల కొనుగోలుకు ఉపయోగించడంతో పాటు, లెక్కలు మార్చేందుకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ఏర్పాటు చేసినట్లు అధికారులు గుర్తించారు. ఇదే సమయంలో విద్యాశాఖ అధికారులు ఈ అక్రమాలను ఎందుకు పట్టించుకోలేదన్న విషయం పెద్ద ప్రశ్నగా మారింది. తమకు ఇచ్చే లంచాల కారణంగా శ్రీ చైతన్య సంస్థకు పూర్తిగా మద్దతుగా మారిపోయారు. ఫీజులు కట్టలేకపోతే విద్యార్థులను తరగతుల నుంచి బయటకు పంపడం, పరీక్షల్లో తక్కువ మార్కులు వస్తే అవమానించడం వంటి చర్యలు విద్యార్థులపై తీవ్ర ఒత్తిడిని పెంచాయి. కొంతమంది విద్యార్థులు ఒత్తిడిని తట్టుకోలేక ప్రాణాలు తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ అక్రమ వ్యవస్థను అంతమొందించడానికి ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టి, పన్ను ఎగ్గొట్టిన సంస్థను కఠినంగా శిక్షించాలి. విద్యార్థులపై జరిగే వేధింపులను అరికట్టేందుకు కఠిన నియంత్రణలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**శ్రీ చైతన్య పై ఐటీ దాడులు – బయటపడ్డ సంచలన నిజాలు**

గత ఐదు రోజులుగా ఐటీ శాఖ తనిఖీలు నిర్వహించిన నేపథ్యంలో శ్రీ చైతన్య సంస్థ కోట్లాది రూపాయల అక్రమాలకు పాల్పడినట్లు వెల్లడైంది. సంస్థ యాజమాన్యం విద్యార్థుల నుంచి వసూలు చేసిన భారీ మొత్తాన్ని పన్ను ఎగ్గొట్టేందుకు వివిధ మార్గాలను అన్వేషించింది. ఇందులో భాగంగా రెండు ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లు అభివృద్ధి చేశారు. ఒక సాఫ్ట్‌వేర్ ద్వారా అధికారిక లెక్కలు నిర్వహించి, మరొకదాని ద్వారా నిజమైన లావాదేవీలను దాచిపెట్టినట్లు తేలింది. విద్యాసంస్థల్లో విద్యార్థుల సంఖ్య, ఫీజుల లెక్కలు, లావాదేవీలు అన్ని దాచిపెట్టి, ప్రభుత్వానికి తక్కువ ఆదాయాన్ని చూపడం ద్వారా పన్నులను ఎగ్గొట్టారు. వసూలైన కోట్ల రూపాయలను అక్రమంగా ఇతర వ్యాపారాల్లో పెట్టుబడి పెట్టినట్లు సమాచారం. ఐటీ అధికారులు ఇప్పటికే ఈ వ్యవహారంపై కేసులు నమోదు చేశారు.

**విద్యార్థులపై అమానుషంగా వ్యవహరించిన యాజమాన్యం**

కేవలం ఆర్థిక దోపిడీ మాత్రమే కాదు, శ్రీ చైతన్య విద్యార్థుల హక్కులను పూర్తిగా తుంగలో తొక్కింది. ఫీజులు కట్టలేకపోతే విద్యార్థులను తరగతులకు అనుమతించకుండా అవమానపరచడం, తల్లిదండ్రులను ఒత్తిడికి గురిచేయడం, పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చినప్పుడల్లా దూషించడం వంటి చర్యలు విద్యార్థుల మానసిక స్థితిని దెబ్బతీశాయి. ఈ ఒత్తిడిని తట్టుకోలేక ఇటీవల పలువురు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. కానీ, విద్యాశాఖ ఈ ఘటనలను పట్టించుకోకపోవడం సమాజం మొత్తం కోసం ఆందోళన కలిగించే విషయం. విద్యారంగంలో అతి పెద్ద సంస్థగా పేరొందిన శ్రీ చైతన్య, విద్యార్థుల ప్రాణాలను సైతం లెక్కచేయకుండా లాభాల కోసం పరితపిస్తోంది.

**లంచాలతో నడుస్తున్న విద్యాశాఖ – నిర్లక్ష్యంగా ఉన్న అధికారులు**

ప్రభుత్వం విద్యాసంస్థలను నియంత్రించేందుకు ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసింది. కానీ, ఈ శాఖ అధికారులకు లంచాలు అందితే విద్యా సంస్థల అక్రమాల్ని మూసివేయడమే వారి విధిగా మారింది. ఐటీ శాఖ చేపట్టిన తనిఖీలతో విద్యాశాఖ అధికారుల అసలైన నిజస్వరూపం బయటపడింది. కోలేజీలలో నియమ నిబంధనల ప్రకారం తరగతులు నిర్వహిస్తున్నారా లేదా అన్నదాన్ని నిరంతరం పరిశీలించాల్సిన బాధ్యత ఉన్నా, అధికారులు లక్షల రూపాయల లంచాలను స్వీకరించి అక్రమాలను పట్టించుకోలేదు. ప్రభుత్వ ఖజానాకు పెద్ద ఎత్తున నష్టం కలిగేలా వ్యవహరించడమే కాకుండా, విద్యార్థుల జీవితం ప్రమాదంలో పడేలా చేశారు.

### అధికారులపై విచారణకు రంగం సిద్ధం

ఈ వ్యవహారంపై ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యా సంస్థలు విద్యార్థుల్ని మానసికంగా వేధించకుండా ఉండటానికి ప్రభుత్వం కఠిన నియంత్రణలు అమలు చేయాలి. శ్రీ చైతన్య సంస్థపై సమగ్ర విచారణ జరిపించి, పన్ను ఎగ్గొట్టిన మొత్తం ప్రభుత్వ ఖజానాకు వచ్చేలా చర్యలు తీసుకోవాలి. అక్రమాలకు సహకరించిన విద్యాశాఖ అధికారులను గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. విద్యారంగాన్ని పూర్తిగా పారదర్శకంగా మార్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలి. విద్యార్థుల భద్రతను ముఖ్యంగా పరిగణనలోకి తీసుకుని, ఇలాంటి సంస్థల వేధింపులకు పూర్తిగా ముగింపు పలకాలి.



# అన్నదాతల కష్టాన్ని కాపాడేందుకు

## సాగునీరు సజావుగా జరిగేలా ప్రణాళికలు

### చివరి ఆయకట్టు వరకు సాగర్ జలాలు అందిస్తాం

- సారునీరు వృధా కాకుండా రైతులు సాగునీరు ఉపయోగించుకోవాలి
- ఆధాయం ఎక్కువ వచ్చే ఆయిల్ ఫాం పంటల పై రైతులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**చింతకాని, మహా:** సాగర్ జలాలు కాలువ ద్వారా సరఫరా అవుతున్న సాగునీరు ఆయకట్టు చివరి ప్రాంతాలకు అందేలా సమతుల్యతను పాటించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం కలెక్టర్ చింతకాని మండలంలో పర్యటించారు. అధికారులతో కలిసి మండలంలోని నాగులవంచ, సీతంపేట గ్రామాల్లో సాగర్ కెనాల్ ద్వారా ఆయకట్టుకు సీతంపేట మేజర్ కాల్వ ద్వారా వదులుతున్న సాగునీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఆనతరం కలెక్టర్ స్థానిక రైతులతో కలిసి సాగర్ ఆయకట్టు కెనాల్ గుండా నడుచుకుంటూ వారితో ముచ్చటించారు. కెనాల్ గట్టు వద్ద కూర్చొని సాగునీరు పై రైతుల అభిప్రాయాలు వాస్తవాలను చెప్పమన్నారు. పోలాల్లో పంటల పరిస్థితి, సరిపడా సాగునీరు వస్తుందా, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, కరెంటు సమస్యలు ఏర్పడుతున్నాయా అంటూ రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఇప్పుడు సాగునీటి సమస్యలు లేవని మరికొన్ని రోజులు ఆయకట్టుకు సజావుగా నీరు ఇస్తే పంటలకు ఏలాంటి నష్టం ఉండదని చెప్పారు. మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలుకు కేంద్ర ఏర్పాటుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానన్నారు. చెరువులు, ఎన్ఎస్పి కాల్వకట్టలు ఆక్రమణకు గురవకుండా చర్యలు చేపట్టాలన్నారు. నాగులవంచలో ఎస్బిఐ శాఖ, ఆధార్ కేంద్రం, శాఖా గ్రంథాలయాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. పామాయిల్ పంటపై రైతులకు అవగాహన కల్పించాలని, లాభదాయక పంటలపై రైతుల దృష్టి మల్లేలా చూడాలని అన్నారు. పామాయిల్ పంట ఎంతో లాభదాయకమని, చీడపీడలు ఉండవని, కోతుల బెడద ఉండదని, మార్కెట్ లో మంచి డిమాండ్ ఉందని కలెక్టర్ అన్నారు. అన్ని ఖర్చులు పోనూ, ఎకరానికి లక్షకు తగ్గకుండా ఆదాయం వస్తుందని, ప్రభుత్వం పంటకు సబ్సీడీ కూడా యిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, సాగునీటి సరఫరా సమర్థవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కాల్వ ద్వారా నీరు ఆయకట్టు చివరి ప్రాంతాలకు చేరకుండా ఎగువ ప్రాంతాల్లోని రైతులు మోటర్లు, పంప్‌సెట్లు ఉపయోగించి నీటిని వినియోగిస్తున్న పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. రైతుల పంటలను కాపాడేందుకు అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు ఎవరూ అందోళన పడవద్దని సూచించారు. సాగునీటి సరఫరా పద్ధతులు మెరుగు పరిచేందుకు తగిన చర్యలు చేపడుతామని కలెక్టర్ రైతులకు భరోసా కల్పించారు. అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలని, ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చూడాలన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు, అధికారుల ద్వారా ఎప్పటికప్పుడు సాగునీటిని పర్యవేక్షణ చేయాలని, సాగు నీరు ఎక్కడ దారి మల్లకుండా చూడాలన్నారు. లస్కర్ లందరూ కాల్వపై అప్రమత్తంగా పనిచేయాలని ఆదేశించారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, వ్యవసాయ సహాయ సంచాలకులు విజయ చంద్ర, ఇర్రిగేషన్ ఇఇ రామకృష్ణ, ఏఇ లు మహేష్, సురేష్, సందీప్, ట్రాన్స్కో ఏఇ ఉమామహేశ్వరి, మండల తహసీల్దార్ ఆనంతరాజు, ఏఇఓ కల్యాణి, అధికారులు, తదితరులు ఉన్నారు.

ANN తెలుగు
మహా పత్రిక
Follow: @ANNTELUGU
16-03-2025 | శనివారం, హైదరాబాద్
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం


### ప్రతీ ఇంట్లో పుస్తకాల గది ఉంచుకోవాలి

# స్వేరోలంతా భయం ను నిర్మించాలి

### స్వేరోస్ వ్యవస్థాపక అధ్యక్షుడు.. డాక్టర్.ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్



**నేలకొండపల్లి, మహా:** ప్రతీ ఇంట్లో పుస్తకాల గదిని ఉంచుకోవాలని స్వేరోస్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ సూచించారు. మండల కేంద్రంలోని బౌద్ధక్షేత్రం వద్ద స్వేరోస్ ఆధ్వర్యంలో చేపట్టిన భీమ్ దీక్ష ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...స్వేరోల పవిత్ర మాసంలో కాన్షీరాం జయంతి నుంచి..అంబేద్కర్ జయంతి వరకు దీక్ష జరుగుతుందని అన్నారు. జ్ఞానం సాయంతో గురుత్వాకర్షణ కు వ్యతిరేకంగా కాంతి వేగంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దీక్ష కేవలం నెల మాత్రమే కాకుండా...జీవితాంతం కొనసాగించాలని పిలుపునిచ్చారు. స్వేరోలంతా ఏ పని చేసినా ఆ రంగంలో అందరికంటే గొప్పగా రాణించేలా కష్టపడి చేయాలని తెలిపారు. భీమ్ దీక్ష లో భాగంగా కుటుంబం అంతా కలిసి వారానికి కనీసం మూడు రోజులైనా పుస్తకపఠనం చేయాలన్నారు. ఈ నెల రోజులు ఫోన్లకు దూరంగా ఉండి... పుస్తకాలకు దగ్గరగా ఉండాలన్నారు. గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు, గొప్ప గొప్ప దేశాలను సందర్శించాలని అన్నారు. పిల్లలు భవిష్యత్ లో ఉన్నతమైన వ్యక్తులుగా, వ్యాపారవేత్తలుగా తయారయ్యే అవకాశం ఉందని అన్నారు. అప్పులు చేసి పెళ్లిలు చేయటం కాకుండా... శౌరీ వాపస్ కార్యక్రమం చేపట్టాలని అన్నారు. మద్య పానం, ధూమపానం దగ్గరికీ రానివ్వకుండా, గంజాయి వంటి డ్రగ్స్కి దూరంగా ఉండాలన్నారు. పిల్లలను క్రీడాకారులు గా తీర్చిదిద్దటం ద్వారా ఆత్మహత్యలకు దూరంగా ఉంటారని అన్నారు. మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని గొప్ప వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అధికారం, ఆత్మగౌరవం బతకాలంటే ఆర్థిక స్వాతంత్ర ముఖ్యమని అన్నారు. పేద వ్యాపారస్తులను కలిసి సన్మానించాలని సూచించారు. స్వేరోలు వ్యాపార రంగంలోరాణించాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వచ్చిన తరువాత ఉద్యోగాలు పొందే అవకాశం కూడ లేదన్నారు. టెక్నాలజీ కి అనుగుణంగా జ్ఞానం పెంచుకోవాలని అన్నారు. ఇంకా మొబైల్ ఫోన్ వద్దే ఆగిపోవద్దని స్పష్టం చేశారు. మనకు తెలియకుండా మనలో ఉండే " భయంను ఏప్రిల్ 13 న భీమ్ దీక్ష ముగింపు రోజున తీసివేయాలని అన్నారు. రాబోయే రోజులలో స్వేరోయిజన్నా అన్ని బండాలకు విస్తరిస్తామన్నారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం, జ్ఞాన 'బడ్గధారణ. పిల్లల కాళ్లు కడగటం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. అన్నారు.రాబోయే రోజులలో స్వేరోయిజన్నా అన్ని ఖండాలకు విస్తరిస్తామన్నారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం, జ్ఞాన ఖడ్గధారణ, పిల్లల కాళ్లు కడగటం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ ప్రతినిధులు వీరయ్య, ప్రవీన్, బల్గూరి దర్గయ్య, బాలప్రసాద్, రమేష్, సదానందం, పుల్లయ్య, కిషన్, ప్రకాష్, లలిత, శోభ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ



**మహా, భద్రాచలం :** టిఎన్జీవోస్ ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు, సెక్రెటరీ గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఉన్న హై స్కూల్ నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్, పెన్సిల్,ఎరేజర్ మరియు పౌచ్ లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నేడు ఎందరో విద్యార్థులు గవర్నమెంట్ స్కూల్లో చదువుకునే పెద్ద ఆఫీసర్లు అయ్యారని, అటువంటి వారందరినీ ఆదర్శంగా తీసుకొని మీ భవిష్యత్తుని విద్య ద్వారా బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దుకోవలసిన బాధ్యత మీ మీదే ఉన్నదని కోరారు. పదవ తరగతి పరీక్షలలో మంచి మార్కులు సాధించి ఉత్తీర్ణులు కావాలని అన్నారు.

# లోక్యతండాలో ఇంటింటా ..

# పండుగ

- రెండవ రోజు ఘనంగా హోలి వేడుకలు
- తెల్లవారుజామున ప్రారంభమైన "కామదాహనం"
- ఆకట్టుకున్న ధూంఢ్ ఆట..
- 23మంది చిన్నారులకు నామకరణం చేసిన కుల పెద్దలు
- హాజరైన బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజ్ కుమార్
- నేడు మూడవ రోజు "రంగోలి"..





**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలంలోని లోక్యతండాలో ఇంటింటా పండుగ జరిగింది. ప్రతి ఇంట్లో హోలి వేడుకలను అద్భుతంగా జరపుకున్నారు. మూడు రోజుల హోలి వేడుకల్లో భాగంగా రెండవ రోజు హోలి సంబురాలను బంజారా పుత్రులు ఘనంగా జరుపుకున్నారు. బంజార సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టే విధంగా హోలి వేడుకలను జరుపుకున్నారు. ఈ వేడుకలను తిలకించేందుకు సుదురా ప్రాంతాల నుంచి వేలాది మంది గిరిజనులు హాజరైయ్యారు. ప్రతి ఇంటా పండుగ చేసుకున్న బంజారులు రోజంతా ఉల్లాసంగా, ఉత్సాహంగా జరుపుకున్నారు. యువకుల కేరింతలు, పెద్దవారు డ్యాన్సులు, మహిళల నృత్యాలు చేస్తూ సందడి చేశారు.

**• తెల్లవారుజామున కామదాహనం**

లోక్యతండాలో రెండవ రోజు హోలి వేడుకల్లో భాగంగా శనివారం తెల్లవారుజామున కామదాహనం కార్యక్రమాన్ని గిరిజనులు అద్భుతంగా జరుపుకున్నారు. లోక్యతండా, జగ్మల్ తండా, కొత్త తండాలోని బంజారులు ప్రతి ఇంటికి ఒక కట్టె చొప్పున కామదాహనం స్థలం వద్దకు తీసుకొచ్చి ఒక కుప్పగా పేర్చారు. తెల్లవారుజామున 3గంటలకు కుల పెద్దలు గేరియా, కారోబార్ ఇద్దరు ప్రత్యేక పూజలు చేసి కామదాహనం ప్రారంభిస్తారు. మూడు తండా వాసులు ఆ మంటల చుట్టు ప్రదక్షణలు చేస్తూ, పాటలు పాడుతూ గిరిజన సంప్రదాయ పద్ధతిలో డ్యాన్సులు చేస్తూ భక్తి భావంతో నిర్వహిస్తారు. మహిళలు, పెళ్ళి కాని యువతులు, పిల్లలు లేని వారు, కొత్తగా పెళ్ళైన వారు చిన్నారులు, మంటల చుట్టు తిరుగుతూ చల్లగా చూడాలని, పాడిపంటలు చక్కగా పండాలని కామదేవుడ్ని కోరుకుంటారు. అయితే ఈ సమయంలో యువకుల చేసిన సందడి అంతా ఇంతా కాదు.. చెర్రా అంటూ యువకులు, యువతులను ఆట పట్టించే తీరు బహు ముచ్చటిగా అనిపించింది.

**• ఘనంగా ధూంఢ్.. మగబిడ్డలకు పేర్లు పెట్టినా కుల పెద్ద..**


హోలి వేడుకల్లో రెండవ రోజు మరో ఘట్టం ధూంఢ్.. బంజారా సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టే అధ్భుతమైన సంప్రదాయ కార్యక్రమం ధూంఢ్.. గత హోలి నుంచి ఈ హోలి వరకు ఆ మూడు గ్రామాల్లో పుట్టే మగబిడ్డకు నామకరణం చేసే కార్యక్రమమే "ధూంఢ్" పండుగ.. గత హోలి నుంచి ఈ హోలి వరకు 23మంది మగబిడ్డలు జన్మించిగా, అందరి ఇండ్లలో ధూంఢ్ పండుగ జరిగింది. ఆ 23 మంది చిన్నారులకు గ్రామ కుల పెద్దలు గేరియా, కారోబార్, పెద్దలు జర్పుల బాలాజీ నాయక్, వడ్తియా సెట్రామ్ నాయక్, వడ్తియా రాంచంద్రునాయక్, శ్రీను నాయక్, రాజు నాయక్, మచ్చు నాయక్, హాము నాయక్ తదితరులు చిన్నారులను నేలపై కుర్చోబెట్టి పాటలు పాడి, కోలాటమాడి నామకరణం చేశారు. ఈ సందర్భంలో యువకులు డ్యాన్సులతో సందడి చేశారు. అనంతరం ప్రతి ఇంటి వద్ద మొక్కులు చెల్లించుకున్నారు.

**• హాజరైన బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజ్ కుమార్ రాథోడ్..**

లోక్యతండాలో జరుగుతున్న హోలి వేడుకలను చూసేందుకు బంజారా సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజ్ కుమార్ రాథోడ్ లోక్యతండాకు వచ్చారు. తెల్లవారుజామున జరిగిన కామదాహనం కార్యక్రమానికి హాజరై సందడి చేశారు. పేరుపేరునా ప్రతి ఒక్కరిని పలకరించారు. బంజారుల సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టే విధంగా వందేళ్ళుగా హోలి పండుగను ఇంత ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. బంజారా బిడ్డలందరికి హోలి శుభాకాంక్షలు తెలిపారు.

**• నేడు రంగోలి..**

లోక్యతండా పంచాయతీ లో జరిగే మూడు రోజుల హోలి పండుగ ఆదివారం రంగోలి తో ముగియనుంది. రెండు రోజుల పాటు సంప్రదాయ బద్ధంగా నిర్వహించిన వేడుకలతో పాటు మూడవ రోజు రంగులు చల్లుకుంటూ హోలి పండుగను జరుపుకుంటారు. కొత్త తండా, లోక్యతండా, జగ్మల్ తండాలోని చౌరస్తాలో పెద్దల నుంచి, చిన్నారుల వరకు రంగులు చల్లుకుంటూ హోలి శుభాకాంక్షలు చెప్పుకుంటారు. డీజేలతో డ్యాన్స్ లు చేస్తారు. మహిళలు బంజారా నృత్యాలు చేస్తారు. దీంతో మూడు రోజుల పండుగను ముగిస్తారు.



# బదిలీపై వెళ్తున్న ఆర్ఐ ను ఘనంగా సన్మానించిన ప్రెస్ క్లబ్ సభ్యులు

- రెవిన్యూ సమస్యల పరిష్కారంలో తనదైన ముద్ర వేసుకున్న లక్ష్మణ్
- విమర్శలకు తావులేని అధికారిగా గుర్తింపు

**బోనకల్, మహా:** గత కొన్ని సంవత్సరాలుగా తాసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ గా విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై నేలకొండపల్లి మండలానికి వెళ్తున్న గూగులోతు లక్ష్మణ్ ను మండల కేంద్రంలోని సాయిబాబా కళ్యాణ మండపంలో మండల రేషన్ డీలర్లు సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు.రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు సభకు మండల తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్,మండల అభివృద్ధి అధికారి రురావత్ రమాదేవి,ఎస్సై కడగండ్ల మధుబాబు,మండల విద్యాశాఖ అధికారి దామాలపుల్లయ్యలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్గా 4సంవత్సరాల 5నెలల20రోజులపాటు విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న గూగులోత్ లక్ష్మణ్ వారి సతీమణి విజయకి మండల ప్రెస్ క్లబ్ 1 సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు శ్రీనివాస రాథోడ్ మాట్లాడుతూ వృత్తిని అంకితభావంతో నిర్వహించి,విమర్శలకు తావు లేకుండా అందరి మన్నలను పొందడం కొందరి అధికారులకే సాధ్యమవుతుందని ఆకోవలోకే గుగులోతు లక్ష్మణ్ వస్తారన్నారు,విద్యార్థులకు ఏ విధమైన సర్టిఫికెట్ల అవసరమైన జాప్యం చేయకుండా వారికి అందించేందుకు లక్ష్మణ్ ఎంతో కృషి చేసేవారని వారి సేవలను కొనియాడారు, వారి భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి మాట్లాడుతూ బోనకల్ మండలానికి మొదట ఏ అధికారి రావాలన్న కొంత భయపడతారని అందుకు కారణం మండలంలో గల రాజకీయ పార్టీల పోరాటాలు,అవి కొంత మేరకు నిజమే అయినాకానీ ఈమండలానికి వచ్చిన అధికారి మండలం విడిచి వెళ్లాలంటే బాధతో వెళ్తారని ఆ విధంగా మండల నాయకులు పనిచేసే అధికారులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటారని,పనిచేయని వారిని చేసేలా చేస్తారని అన్నారు,ఆర్ఐ లక్ష్మణ్ సుదీర్ఘకాలంగా రెవెన్యూ సమస్యలు పరిష్కరించడంలో తనదైన ముద్ర వేసుకున్నట్లు తెలిపారు,ప్రజా సమస్యల పరిష్కరించడం కోసం మీడియా ఆయన దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను సత్వరమే పరిష్కరించే దిశ పనిచేసేవారని అన్నారు. ప్రెస్ క్లబ్ సభ్యులు బదిలీపై వెళ్తున్న ఆర్ ఐ లక్ష్మణ్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు మంద సత్యానందం,షేక్ బాజీ షరీఫ్,యంగళ గౌతం ,నాగటి రాజశేఖర్,మాగి ముఖేష్ తదితరులు ఉన్నారు.



వేసవిలో ఆర్ టీ సి ఉద్యోగులకు

# మజ్జిగ ప్యాకెట్స్




**మహా, భద్రాచలం :** వేసవికాలం దృష్టిలో ఉంచుకుని ఆర్ టీ సి ఉద్యోగులకు ప్రతి రోజు మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ చేస్తున్నట్లు భద్రాచలం డి ఎం తిరుపతి తెలిపారు. శనివారం కార్యక్రమాన్ని ప్రారంభించి డ్రైవర్, కండక్టర్, సిబ్బందికి మజ్జిగ ప్యాకెట్స్ అందజేశారు. ప్రతి రోజు ఉదయం 11.30 గంటలనుండి ఆర్ టీ సి డిపో గేట్ వద్ద పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ఆర్ టీ సి ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# జగదీశ్ రెడ్డి పై సస్పెన్షన్ ఎత్తివేయాలి

## బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన



**మహా, భద్రాచలం :** శాసనసభలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ ప్రజా సమస్యల గురించి మాట్లాడిన జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ ను నిరసిస్తూ భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన వ్యక్తం చేసి అనంతరం అంబేద్కర్ విగ్రహం కు వినతిపత్రం సమర్పించారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ, శాసనసభలో స్పీకర్ మీద ఎటువంటి ఆరోపణలు జగదీశ్వర్ రెడ్డి చేయలేదని, కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సస్పెండ్ చేపించాడని శాసనసభ విధానాలకు నిర్ణయాల కు అనుగుణంగా మాట్లాడే సీనియర్ శాసన సభ్యుడు జగదీశ్ రెడ్డి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కో కన్వీనర్ రేపాక పూర్ణచందర్రావు, మండల నాయకులు అయినాల రామకృష్ణ, కాపుల సూరిబాబు, తూతీక ప్రకాష్, అంబటికర్ర కృష్ణ, నానిపల్లి శ్రీను, బాసిపోయిన మోహన్ రావు,రావూరి రవికిరణ్, బద్ది బాబి, ఇమంది నాగేశ్వరరావు, మురాలడానియల్ ప్రదీప్, మహిళా నాయకురాలు కావూరి సీతా మహాలక్ష్మి, పూజల లక్ష్మి,తెల్లం రాణి, గంపల రవి కుమారి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.




కోర్ట్ లో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగికి

# లైంగిక వేధింపులు

**మహా, భద్రాచలం:** కోర్ట్ లో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగికి కూడా లైంగిక వేధింపులు తప్పలేదు.భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్ట్ లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నమహిళ ఉద్యోగిని అదే కోర్ట్ లో బెంచ్ క్లర్క్ గా పనిచేస్తున్న సత్యనారాయణ గత కొంతకాలంగా తనను మానసికంగా, లైంగికంగా వేధిస్తున్నాడంటూ స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసింది.భాధిత మహిళా ఉద్యోగి పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

# చెరువును పరిశీలించిన

## జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ

### చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలి



**ముదిగొండ , మహా :** యాసంగి సాగులో రైతుల సాగు చేసిన పంటలకు,చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ అధికారులను ఆదేశించారు. మండలపరిధిలో కమలాపురంలో ఆమె శనివారం పర్యటించారు.ఈసందర్భంగా శ్రీజ పొలాలతోపాటు,చెరువును క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు.అనంతరం ఆమె అధికారులతో మాట్లాడారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా,కాలువ చివరి భూములు సాగర్ జలాలతో నిండాలన్నారు.అధికారులు రైతుల సమస్యలను తెలుసుకొని జిల్లా అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు.విధి నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ హెచ్చరించారు.ఆమె వెంట ఎంపిడిఓ శ్రీధర్ స్వామి,నాయబ్ తాహశీల్దార్ కె లక్ష్మి,,ఆర్ఐ ప్రసన్నకుమార్,గ్రామ మాజీ ఉపసర్పంచ్ అవసాని వెంకన్న,పంచాయతీ సెక్రెటరీ బి లక్ష్మి.పలువురు రైతులు పాల్గొన్నారు.



# ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం

**పాల్వంచ, మహా:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యూ పాల్వంచ శ్రీసీతారామాంజనేయ స్వామి వారి పురాతన ఆలయ కమిటీ అధ్యక్షులు ఎస్వీ రామానుజాచార్యులు, సభ్యులు సముద్రాల వెంకటేశ్వరరావు,భాడిశ శంకరరావు, సముద్రాల శ్రీనివాసరావు,వనపర్తి సాయి జగదీష్ తదితరులు కలిసి వచ్చే నెల 5 నుంచి 7వతేదీ వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాలకు రావలసిందిగా కోరుతూ ఆహ్వానించారు.శ్రీరామనవమి సందర్భంగా న్యూపాల్వంచ బొల్లోరిగూడెం హైస్కూల్ వెనుక నెలకొన్న పురాతన శ్రీరామాలయంలో ఏప్రిల్ 5వతేదీ నుంచి 7వరకు జరిగే బ్రహ్మోత్సవాలలో భాగంగా 6వతేదీన ఉదయం స్వామి వారి కళ్యాణం జరుగుతుందని,ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా కోరుతూ ఎంపీ రవిచంద్రను శనివారం మధ్యాహ్నం కలిసి శాలువాతో సత్కరించి శుభపత్రికను అందజేసి సాదరంగా ఆహ్వానించారు.

# పెట్రోల్ బంక్ కు అక్రమంగా మట్టి రవాణా





**మహా, కూసుమంచి :** రెవెన్యూ కార్యాలయానికి అతి కొద్ది దూరం.. జాతీయ రహదారి పక్కనే.. కూసుమంచి మండల కేంద్రంలో.. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో నూతనంగా పెట్రోల్ బంక్ నిర్మాణం చేస్తున్నారు. ఈ బంక్ నిర్మాణానికి మట్టి అవసరం ఉంది.. అయితే మట్టి తవ్వకాలు చేసేందుకు కచ్చితంగా ప్రభుత్వ అనుమతి కావాల్సి ఉంది.. కానీ రెవెన్యూ శాఖ, మైనింగ్ శాఖ అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా అర్ధరాత్రుల పాటు మట్టి తవ్వకాలు చేస్తున్నారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులు నిమ్మకుంటున్నారనే విషయంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కూసుమంచి మండలంలో పలు గ్రామాల్లో మట్టి మాఫియా రాత్రి పగలు తేడా లేకుండా రెచ్చిపోతుంది. కొన్ని శాఖల ఉద్యోగుల అండదండలతో? మట్టిమాఫియా రెచ్చిపోయి అక్రమాలకు పాల్పడుతూ తమ అక్రమ మట్టి దందాను మూడు పువ్వులు ఆరు కాయలుగా యథేచ్ఛగా నిర్వహిస్తున్నారు. ఈ మాఫియాను అరికట్టడంలో ప్రభుత్వానికి ఆదాయము సమకూర్చటంలో అటు మైనింగ్, ఇటు రెవెన్యూ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారనే విమర్శలు మండలంలో వినిపిస్తున్నాయి. కూసుమంచి మండలంలోని గురువాయి గూడెం గ్రామ శివారు చెరువు కు అతి దగ్గర్లో రైతులు భూమి డెవలప్మెంట్ పేరిట సుమారు 10మీటర్ల లోతు మట్టిని జేసీబీల సహాయంతో ట్రాక్టర్ ల ద్వారా కూసుమంచి గ్రామ శివారు ఖమ్మం సూర్యాపేట జాతీయ రహదారి వెంబడి ఓ పెట్రోల్ బంకు నిర్మాణానికి తరలిస్తున్నారు. లక్షలాది రూపాయలు విలువజేసే విలువైన మట్టిని ఎటువంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా ట్రాక్టర్ ల ద్వారా తరలిస్తూ కొన్ని గంటల్లోనే లక్షలు గడిస్తూ అక్రమ మట్టి దందాను కొనసాగిస్తూన్నారు. ఇది వారికి నిరంతరం దినచర్యగా మారిపోయింది. ఆదివారం,పండుగ దినాలు ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు రోజులను ఆదునుగా చేసుకొని రెచ్చిపోతున్నట్లు తెలుస్తోంది. అడ్డుకోవాల్సిన ఆయా శాఖల అధికారులు మట్టి మాఫియాతో చేతులు కలుపుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి..! ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులకు పట్టాదారు పాస్ పుస్తకం ఉన్నా, పిరికడు మట్టి రోడ్డు ఎక్కాలన్నా రెవెన్యూ లేదా మైనింగ్ అధికారుల అనుమతి ఉండాలన్న విషయం రెవెన్యూ అధికారులకు తెలిసిందే.

**ట్రాక్టర్ ట్రిప్పుకు భారీగా వసూళ్ళు..**

మండలంలోని పలు గ్రామాల్లో సేకరించిన మట్టిని పరిసర ప్రాంతాల్లో జాతీయ రహదారి వెంట వెలుస్తున్న వెంచర్లకు, వివిధ ప్రైవేట్ వ్యాపార భవన సముదాయాలకు ట్రిప్పుకు సుమారు రూ.500 నుండి రూ. 1000 లకు జేసీబిల సహాయంతో ట్రాక్టర్ ల ద్వారా అక్రమంగా మట్టిని తరలించి పెద్ద మొత్తంలో డబ్బులు దండుకుంటున్నారు. రాత్రి పగలు వేళల్లో జెసిబిల సహాయంతో, లారీ మాన్ ట్రిప్పులతో పెద్ద ఎత్తున అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని మట్టి మాఫియతో కుమ్మక్కు కావడంతోనే అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు పలు గ్రామల్లో వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా మైనింగ్,రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖ అధికారులు జోక్యం చేసుకొని అక్రమ మట్టి దందాను అరికట్టి ప్రభుత్వానికి రాబడి తేవాలని ప్రజల కోరుతున్నారు.

**జేసీబీని పట్టుకుని వదిలిన రెవెన్యూ అధికారులు**

గురువాయిగూడెం గ్రామ పంచాయితీ పరిధిలో పట్టా ల్యాండ్ కలిగిన ఓ రైతు వేదికలో భూమిలో ల్యాండ్ డెవలప్మెంట్ పేరుతో అక్రమంగా తరలిస్తున్న మట్టి విషయంపై రెవెన్యూ అధికారులకు మీడియా సమాచారం అందించారు. దీంతో రెవెన్యూ అధికారులు వెంటనే మట్టి తరలించే ప్రదేశానికి వెళ్ళారు. సదరు అక్రమ మట్టి వ్యాపారులపై తమ సిబ్బందిని పంపించి చర్యలు తీసుకున్నామన్నారు. జేసీబీని రెవెన్యూ ఆఫీస్ కు తీసుకొచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ విషయంపై తహసీల్దార్ కరుణ శ్రీ ని వివరణ కోరగా మండలంలో ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా పట్టా ల్యాండ్ అయిన, ప్రభుత్వ ల్యాండ్ అయిన సరే పర్మిషన్ తీసుకోవాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా మట్టి తరలిస్తే చర్యలు తీసుకుంటామని కూసుమంచి తహసీల్దార్ కరుణా శ్రీ తెలిపారు.

# ట్రాఫిక్ ఫ్రీ నగరంగా ఖమ్మంను తీర్చిదిద్దుదాం





**ఖమ్మం, మహా :** ట్రాఫిక్ ఫ్రీ నగరంగా ఖమ్మంను తీర్చిదిద్దేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం కాల్వొడ్డులోని మున్నేరు నదిపై నిర్మిస్తున్న తీగల వంతెన నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి పరిశీలించారు. కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతి వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. కేబుల్ బ్రిడ్జి పనులు రెండు వైపులా నుంచి సమాంతరంగా చేపట్టాలని, జూన్ లోపు ఎరక్షన్ పనులు పూర్తి చేయాలని మంత్రి సూచించారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఖమ్మం పట్టణానికి మణిహారంగా ఉండే విధంగా, హైదరాబాద్ లోని దుర్గం చెరువు వద్ద ఉన్న మోడల్ లో లాగా మన ఖమ్మం నగర ప్రధాన నది మున్నేరుపై కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తున్నామని అన్నారు. 180 కోట్లతో ప్రభుత్వం ఖమ్మం నగరంలో కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తుందని, బ్రిడ్జి నిర్మాణ పనులకు 141 కోట్లు, 39 కోట్లు భూ సేకరణ పరిహారానికి కేటాయించడం జరిగిందని అన్నారు. 24 నెలల వ్యవధిలో పనులు పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ ప్రారంభంలో పనులు కొంత ఆలస్యమయ్యాయని అన్నారు. ప్రస్తుతం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని,వర్షాకాలం కంటే ముందు తూర్పు భాగం పనులు పూర్తి చేసుకుంటామని , అనంతరం పడమర వైపు పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. కేబుల్ బ్రిడ్జ్ నిర్మాణం కోసం అవసరమైన భూ సేకరణ, చిన్న, చిన్న వ్యాపారులకు అవసరమైన సహకారం ప్రభుత్వ నుంచి అందించేందుకు కలెక్టర్ అధ్యక్షతన ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. బ్రిడ్జ్ నిర్మాణంలో ఎటువంటి ఆస్తి కోల్పోయిన జీవనోపాధి కోల్పోకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. కేబుల్ బ్రిడ్జి నిర్మాణం వల్ల ఎవరు కూడా నష్టపోవడానికి వీలులేదని అన్నారు. కేబుల్ బ్రిడ్జ్ కు సంబంధించిన అప్రోచ్ రోడ్డు ను 6 లైన్ రోడ్డుగా అభివృద్ధి చేయాలని అన్నారు. రహదారులు విశాలంగా ఉంటే పట్టణ ప్రజలకు, వ్యాపారస్తులకు మంచి లాభం ఉంటుందని అన్నారు. ప్రజల కోరిక మేరకు ఖమ్మం నగరంలో రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నామని అన్నారు. విశాలమైన రహదారులతో త్వరగా అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. బైపాస్ రోడ్డు, కస్బా బజార్ లో రోడ్డు విస్తరణ చేయడం వల్లే అక్కడ అభివృద్ధి సాధ్యమైందని మంత్రి గుర్తు చేశారు. ఆగస్టు 15 నాటికి ఖమ్మం మీదుగా రాజమండ్రి గ్రీన్ ఫీల్డ్ హైవే పూర్తవుతుందని అన్నారు. పాన్నెకల్ నుండి ఇల్లందు క్రాస్ రోడ్డుకు జాతీయ రహదారికి అమరావతి రాజధాని రోడ్డు కనెక్ట్ చేస్తూ 120 కోట్లు మంజూరు చేసామని అన్నారు. ఖమ్మం పట్టణం ట్రాఫిక్ ఫ్రీ చేసే దిశగా రాజమండ్రి, అమరావతి జాతీయ రహదారుల నిర్మాణం, వాటిని కనెక్ట్ చేసేందుకు కూడా పనులు మంజూరు చేసామని అన్నారు. సకాలంలో జాతీయ రహదారుల నిర్మాణం పూర్తి చేసేందుకు అవసరమైన భూసేకరణ, నిర్మాణ పనులు వేగవంతంగా చేసేందుకు సహాయ, సహకారాలను కలెక్టర్ అందిస్తున్నారని, రోడ్డు నిర్మాణ పనులకు ప్రజలు, మీడియా పూర్తిగా సహకరించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్.ఈ. హేమలత, ఈ.ఈ. యుగేందర్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ రవి కుమార్, ఆర్ అండ్ బి డిఈ చంద్ర శేఖర్, జెఈ విశ్వనాథ్, విద్యుత్ శాఖ ఏఈ క్రాంతి సిన్హా, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పల్టీ కొట్టిన కారు..వ్యక్తికి స్వల్పగాయాలు

## కూసుమంచి మండలం జీళ్ల చెరువులో ఘటన



**కూసుమంచి, మహా:** కుక్కను తప్పించబోయి అదుపుతప్పిన కారు బోల్తా కొట్టింది. అతివేగంగా ఉన్న కారు రోడ్డుకు దూరంలో ఉన్న పాఠశాల గోడను ఢీకొట్టడంతో బోల్తా పడింది. దీంతో డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తి స్వల్పంగా గాయపడ్డారు. ఈ ఘటన కూసుమంచి మండలంలో శనివారం తెల్లవారు జూమున చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి కూసుమంచి నుండి ఖమ్మం వైపు వెళ్తున్న బ్రీజా కారు జీళ్లచెరువు బస్టాండ్ సెంటర్ లో హై స్కూల్ ప్రహరీ గోడను ఢీ కొట్టి పల్టీకొట్టింది. ఈ ప్రమాదంలో కూసుమంచి మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తికి గాయాలు కాగా, గుర్తించిన స్థానికులు స్థానిక ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం. అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. కారు ముందుభాగం పూర్తిగా ధ్వంసమైంది. ఈ మేరకు కూసుమంచి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

## మాదిగులను మోసం చేసిన
# నంబర్ వన్ మోసగాడు రేవంత్ రెడ్డి

- మాదిగల వలన గత పాలకులకు పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వ పాలకులకు పడుతుంది
- ఎంఎస్పి జిల్లా నాయకులు నూకల నాగేశ్వరరావు విమర్శ



**ముదిగొండ, మహా :** మాదిగలను మోసం చేసిన నెంబర్ వన్ మోసగాడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని,మాదిగలతో పెట్టుకుంటే,గత పాలకులకు పట్టిన గతే పడుతుందని ఎంఎస్పి జిల్లా నాయకులు నూకల నాగేశ్వరరావు విమర్శించారు.ముదిగొండ తహశీల్దార్ కార్యాలయం ఎదుట గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నిరసన దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ చట్టాన్ని ఆమోదించకుండా ఉన్నత ఉద్యోగాల ఫలితాలను వెల్లడించడం సబబు కాదన్నారు, మొదట నుండి తనకు అన్ని విధాలుగా అండగా ఉండి, రాజకీయంగా ఎదగడానికి బిక్ష పెట్టింది మాదిగ జాతేనని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతిని మోసం చేశారన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్ లో,వర్గీకరణ అమలు చేసి మాదిగ జాతికి న్యాయం చేస్తానని నిండు శాసనసభలో మాట్లాడి,నేడు దాన్ని విస్మరించి దగకోర్ ముఖ్యమంత్రిగా మాదిగ జాతిని విస్మరించి,మాలలకు ఒత్తసు పలికిన ఇట్లాంటి నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో నిన్ను రాజకీయంగా భూస్థాపితం చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తామని ఆయన హెచ్చరించారు. ఇకనైనా సోయి తెచ్చుకొని,ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి ప్రతి ఉద్యోగంలో మాదిగలకు రిజర్వేషన్ల వాటా కల్పించాలని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మాదిగల అగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి లంజపల్లి భద్రం మాదిగ,ఎంఎస్పి మండల అధ్యక్షులు పడిశాల నాగేశ్వరరావుమాదిగ,మండల అధికార ప్రతినిధి కట్టకూరు సురేష్మాదిగ,పాతకోటి సుధాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను
# వెంటనే ప్రారంభించాలి

**మధిర, మహా :** మొక్కజొన్న పంటల సీజన్ ప్రారంభమైనది కనుక ప్రభుత్వం వెంటనే మొక్కజొన్నలకు కేంద్రాలను ప్రారంభించాలని రైతుసంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళారుల బారీ నుండి రైతాంగాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ వేసవిలో సాగులో ఉన్న మొక్కజొన్న పంటకు చివరి తడులకు నీళ్లు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారని చివరి భూముల వరకు సాగరనీలు అందించే కృషిప్రభుత్వ నుండి జరగటం లేదని అన్నారు. మొక్కజొన్న పండించే రైతులకు అధిక మొత్తంలో పెట్టుబడి పెరిగిందని పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వం మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.

## రామయ్య సేవలో ఐ టీ శాఖ ఉన్నతాధికారులు



**మహా, భద్రాచలం :** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని ప్రిన్సిపల్ కమీషనర్ ఆఫ్ ఇన్కమ్ టాక్స్ 4 దండా శ్రీనివాస్ ఐ ఆర్ ఎస్ కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి రామాలయం అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

## వైరా రిజర్వాయర్ కు గోదావరి జలాలు
# చుక్క నీరు రాలేదు



**ఏన్కూర్ మహా:** వైరా రిజర్వాయర్ కు గోదావరి జలాలు అనుసంధానం కోసం సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ నుంచి ఏన్కూరు సాగర్ ఎడమ కాలువ లింక్ రాజీవ్ కెనాల్ ద్వారా విడుదల చేసిన గోదావరి జలాలు వైరా రిజర్వాయర్ కు రావడం లేదు అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. శని వారం నాగార్జున సాగర్ ఎడమ కాలువ తిమ్మారావుపేట వద్ద వైరా రిజర్వాయర్ కు సాగర్ జలాల మళ్లింపు ఎస్కేప్ ఛానల్ మరియు ఏన్కూరు వద్ద సాగర్ ఎడమ కాలువ సీతారామ రాజీవ్ లింక్ కెనాల్ లను రైతు సంఘం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ నుంచి వైరా రిజర్వాయర్ అనుసంధానం పేరు తో రాజీవ్ లింక్ కెనాల్ ఏన్కూరు క్రింది భాగంలో నాగార్జున సాగర్ ఎడమ కాలువ కు అనుసంధానం చేయడం వల్ల వైరా రిజర్వాయర్ ఆయకట్టు కు, కొణిజర్ల మండలం, ఏన్కూరు మండలాల్లో సాగు భూములకు ఉపయోగం లేదని అన్నారు. ప్రస్తుతం రాజీవ్ లింక్ కెనాల్ లో గోదావరి జలాలు 400 క్యూసెక్కుల ప్రవాహం తో పదిహేను కిలోమీటర్ల బ్యాకు వాటర్ మళ్లింపు అసాధ్యం అన్నారు ,110 కోట్ల రూపాయలు వినియోగం తో ఖమ్మం జిల్లా లో తక్కువ ఆయకట్టు కు ప్రయోజనం ఉంటుంది అని అదే సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ నుంచి తిమ్మరావుపేట సమీపంలో హైడ్ రెగ్యులేటర్ వద్ద అనుసంధానం చేసి ఉంటే ప్రస్తుతం గోదావరి జలాలు వినియోగం లోకి వచ్చి నా తల్లాడ, కల్లూరు పెనుబల్లి వేంసూరు మండలాల ఆయకట్టు తోపాటు బోనకల్, కొణిజర్ల, ఏన్కూరు, వైరా మండలాల్లో సాగర్ ఆయకట్టు పరిధిలో సాగు భూములకు కూడా గోదావరి జలాలు ఉపయోగం ఉండేదిఅని అన్నారు, ఇప్పటికైనా వైరా రిజర్వాయర్ కు గోదావరి జలాలు తరలింపు కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి అని డిమాండ్ చేశారు గోదావరి జలాలు ఉమ్మడి ఖమ్మం జిల్లా సాగు భూములు కు నీరు అందించేందుకు అవకాశం ఉన్న అని రకాల ప్రయత్నాలు ప్రభుత్వం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు గుండా సత్యనారాయణ రెడ్డి, జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షుడు దొంతి బోయిన నాగేశ్వరరావు, రైతు సంఘం నాయకులు ఎస్ కె జానీ,కలసాని సాయి, కాకాని కోటేశ్వరరావు సిఐటియు జిల్లా నాయకులు వేల్పుల రాములు,ఇటికాల లెనిన్, మాడపాటి రాజేష్, రాములు, మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు

# మధిరలో నూతన ఆత్మ కమిటీ సమావేశం



**మధిర, మహా :** ఇటీవల నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మరియు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో మధిర రైతు వేదిక నందు ఆత్మ కమిటీ BFAC సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ఏడీఏ మధిర స్వర్ణ విజయ చంద్ర ఆత్మ విధివిధానాలు, ఉద్దేశాల గురించి ఆత్మ డైరెక్టర్లకి వివరించారు.ఈ సమావేశంలో ఆత్మ చైర్మన్ రామకోటేశ్వరరావు మాట్లాడుతూ ఆత్మ కమిటీ సభ్యులందరూ సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకి తీసుకువెళ్లాలని సూచించారు. తర్వాత ARS ప్రధాన శాస్త్రవేత్త రుక్మిణి దేవి మాట్లాడుతూ అపరాల గురించి మరియు వేసవిలో సాగు చేసే రకాల గురించి వివరించారు ముఖ్యంగా పెసర మరియు మినుము యొక్క రకాలు ఆవశ్యకతను వివరించారు. కీటక శాస్త్రవేత్త నాగస్వాతి మాట్లాడుతూ విత్తన శుద్ధి గురించి ముఖ్యంగా అపరాల్లో విత్తన శుద్ధి ఎలా చేసుకోవాలో వివరించారు. అనంతరం భరత్ ప్రస్తుతం ఉన్న పంట విధానాల వల్ల వాతావరణంలో వచ్చే మార్పుల గురించి వివరించి రైతులు ఎలాంటి మెలుకువలు పాటించాలో తెలిపారు. వైరా కేవీకే శాస్త్రవేత్త రవికుమార్ మాట్లాడుతూ పంటల్లో అధిక దిగుబడి ఎలా సాధించాలో వివరించారు. ఆదర్శ ఎన్జీవో రవి, ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్యనారాయణ నేరుగా వరి విత్తే విధానం గురించి డ్రం సీడర్ మరియు కోనో విడర్ గురించి వివరించారు. డిజిటల్ గ్రీన్ సంస్థ యశోద మిర్చిలో నాణ్యత ప్రమాణాలు భూసార పరీక్ష పరికరాల గురించి వివరించారు అలాగే మండలానికి ఒక భూసార పరీక్ష కిట్ ఏఈఓ లకు అందించారు. ఈ కార్యక్రమంలో మధిర డివిజన్లోని ఐదు మండలాల మండల వ్యవసాయ అధికారులు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్,రాజగురు సుఖదేవ్ లు నేటివిద్యార్థి,
# యువతరానికి ఆదర్శం కావాలి

**ఇల్లెందు, మహా:** దేశ స్వాతంత్రం కోసం,బ్రిటిష్ముష్కరులు అమలు చేసిన అనిచివేత,దోపిడి, దౌర్జన్యాలకు,సామ్రాజ్యానికి వ్యతిరేకంగా నిరంతర పోరాట స్ఫూర్తితో సాగిన భగత్ సింగ్ రాజగురు,సుఖదేవులు నేటి విద్యార్థి,యువతరానికి ఆదర్శం కావాలని పివైయల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్, పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ అన్నారు. సమావేశం అనంతరం భగత్ సింగ్ రాజగురు,సుఖదేవుల 94 వ వర్ధంతి సందర్భంగా ముద్రించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ చరిత్ర పుటలు తిరగేస్తే చార్వాకులు, స్పార్టకస్ వంటి ఉజ్వల




తారలు ఉన్నతమైన ప్రగతిశీల ప్రయోజనాల కోసం ప్రాణాలర్పించారని, ప్రపంచ స్థాయిలో చేగువేరా,ఫైడల్ కాస్ట్రో లాంటి విప్లవ వీరులు అమెరికన్ సామ్రాజ్యవాదుల కబంధహస్తాల్లో అమరులయ్యారని అదే కోవలో భారత ఉపఖండం లో భగత్ సింగ్,రాజగురు, సుఖదేవ్ లు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చేతిలో ఉరి తీయబడినరని భగత్ సింగ్ తన సహచరులు కలలుగన్నసార్వభౌమాధికారంలౌకికవాదం,సోషలిజం కోసం పోరాడుతున్న ఎందరికో గొప్ప స్ఫూర్తినిస్తుందని వారు అన్నారు. భారతదేశన్ని పట్టిపీడిస్తున్న సామ్రాజవాదానికి, పెట్టుబడిదారు వ్యవస్థకు,మతోన్మాదం,కులతత్వాలకు వ్యతిరేకంగా భారతీయ విద్యార్థి,యువతరం,ప్రజలు భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని దేశంలో మోడీ ప్రభుత్వం కుహానా దేశభక్తిని బట్టబయలు చేస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అమెరికాలో నివసిస్తున్న భారత ప్రజలపై అనుసరించే దుశ్చర్యలకు వ్యతిరేకంగా భగత్ సింగ్ రాజగురు, సుఖదేవ్ ల 94వ వర్ధంతి సభలను జరుపుకోవాలని వారు పిలుపునిచ్చారు.

మహా పత్రిక
ANN తెలుగు

# అంకిత భావంతో పనిచేస్తే మంచి గుర్తింపు

- తాహాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్
- రెవిన్యూ సమస్యల పరిష్కారంలో తనదైన మార్క్
- విమర్శలకు తావులేని ఆర్ఐగా గుర్తింపు
- 24 ఏళ్ల ఉద్యోగ జీవితంలో బోనకల్ నా గుండెల్లో ఉంటుంది:లక్ష్మణ్
- బదిలీపై వెళ్తున్న ఆర్ఐ లక్ష్మణ్ దంపతులకు ఘన సన్మానం



**బోనకల్, మహా:** విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తే మంచి గుర్తింపు లభస్తుందని మండల తాహాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ పేర్కొన్నారు.శనివారం మండల కేంద్రంలోని సాయిబాబా కళ్యాణ మండపం నందు మండల రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు,ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల తాహాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్,మండల అభివృద్ధి అధికారి రురావత్ రమాదేవి,ఎస్సై కడగండ్ల మధుబాబు,మండల విద్యాశాఖ అధికారి దామాలపుల్లయ్యలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్గా 4సంవత్సరాల 5నెలల 20రోజులపాటు విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న గూగులోత్ లక్ష్మణ్ వారి సతీమణి విజయకి అధికారులు శాలువాతో ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు, తాసిల్దార్ మాట్లాడుతూ నాలుగేండ్లన్నర కాలం పాటు ఎలాంటి మచ్చ లేకుండా విధులు నిర్వహించడం ఆదర్శ నీయమన్నారు.అంకితభావంతో పనిచేస్తే మంచి గుర్తింపు వస్తుందన్నారు ,దానిని కొనసాగిస్తూ బదిలీపై ఎక్కడికి వెళ్లినా ఉన్నతమైన సేవలను అందించాలన్నారు. ఎంపీడీవో రూరావత్ రమాదేవి మాట్లాడుతూ మండల కేంద్రంలో సుదీర్ఘ కాలంగా విధులు నిర్వహించి మండల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని అన్నారు.అలాంటి వ్యక్తి ఇటీవల బదిలీపై వెళ్లడం ఒకపక్క బాధాకరం మరోపక వృత్తి పట్ల బదిలీపై వెళ్లడం సంతోషకరంగా ఉన్నదని అన్నారు.ఎస్సై కడగండ్ల మధుబాబు మాట్లాడుతూ తన పని పట్ల నిబద్ధతతో చేసే వ్యక్తి లక్ష్మణ్ అని అన్నారు,మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తీరుస్తూ,మంచి పేరు ప్రఖ్యాతలు సాధించడం గొప్ప విషయం అన్నారు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ ఎలాంటి జటిలమైన సమస్య అయినా చాకచక్యంగా పరిష్కరిస్తారని, ఎంతటి ఆవేశపరున్నైనా చల్లబరిచే విధంగా మాట్లాడుతూ వారి సమస్య పట్ల సానుకూలంగా స్పందించడమే కాకుండా పరిష్కారం దిశగా పని చేయడంలో ఆయన దిట్ట అన్నారు, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ఆదాయ,కుల ధ్రువీకరణ పత్రాలను సకాలంలో అందిస్తూ అందరి తలలో నాలుక లాగా ఉన్నారని అలాంటి వ్యక్తి బదిలీపై వెళ్లడం బాధగా ఉన్న వృత్తిలో ఇలాంటి బదిలీలు సహజం కావున ఆయన ఎక్కడికి వెళ్లినా మంచి పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆకాంక్షిస్తూ శాలువాలతో ఘనంగా సత్కరించారు,అనంతరం ప్రస్తుతం బదిలీపై వెళ్తున్న ఆర్ఐ లక్ష్మణ్ మాట్లాడుతూ ఇన్నేళ్లు తనకు విధి నిర్వహణలో అన్ని విధాలుగా సహకరించిన మండల నాయకులకు ,మీడియా మిత్రులకు రుణపడి ఉంటానని, తన 24 ఏళ్ల పదవి కాలంలో బోనకల్ మండలం తన గుండెలో ఒక ప్రత్యేకమైన చెరగనిముద్ర వేసుకుంటుందని అన్నారు,తాను పదవి బాధ్యతలు స్వీకరించిన తర్వాత వివిధ గ్రామాల్లో ఉన్నతాధికారులతో కలిసి రెవిన్యూ సమస్యల పరిష్కరించినట్లు తెలిపారు,ఓ పక్క పదోన్నతి పై వెళ్లాలని ఆశ ఉన్నప్పటికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బదిలీపై వెళ్తున్నట్లు తెలిపారు,తెలిసో తెలియకు కార్యాలయంలోనైనా,బయట ఎవరినైనా బాధపెట్టి ఉంటే పెద్దమనస్సు చేసుకొని మన్నించాలంటూ భావాద్వేగానికి లోనయ్యారు,ఈ సన్మాన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు,టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మనేని కృష్ణ,మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, వేమూరి ప్రసాద్,బీపీ నాయక్,పాసంగలపాటి కోటేశ్వరరావు,ఇరుగు జ్ఞానేష్,పిల్లలమర్రి నాగేశ్వరరావు, రేషన్ డీలర్ల సంఘం జాయింట్ సెక్రెటరీ సుంకర రామారావు,అధ్యక్షుడు లింగయ్య,గ్రామాల రేషన్ డీలర్లు, రెవెన్యూ ఉద్యోగులు,ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జెకెఓసి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఐఖ్యపోరాటాలు అవసరం

**ఇల్లెందు, మహా :** ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆద్వర్యంలో కొయగుడెం ఓసిపిలో ఉదయం షిఫ్ట్ నందు ఫిట్ మీటింగ్ నిర్వహించారు. బాణొత్ బాలాజీ అద్యక్షత వహించగా వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య,బ్రాంచ్ కార్యదర్శి ఎండీ నజీర్ అహ్మద్ లు పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఇల్లందు ఏరియా మనుగడకు ఐఖ్య పోరాటాలు అవసరమని జెకెఓసి విస్తరణ ప్రాజెక్టు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఐఖ్య ఉద్యమాలు అవసర మని అందుకు ఎఐటియుసి కార్యాచరణకు పూనుకుం టుందని వారు తెలిపారు. రాజకీయ జోక్యం వలన సింగరేణి పరిస్థితి ఆగమ్య గొచరంగా మారిందని గత బిఆర్ఎస్ పద్దతిలో కాంగ్రెస్ నడుస్తోంది అని డిఎంఎఫ్, సిఎస్ఆర్ తదితర నిధులు దుర్వినియోగం అవుతున్నాయని దుయ్యబట్టారు. యాజమాన్యం ఎమ్మెల్యేలకు సోకాల్ లీడర్లుకు దాసోహం అంటున్నారని కోడా ఆఫ్ డిసిప్లెన్ మరిచారని గుర్తింపు,ప్రాతినిధ్యం సంఘాల తొ చర్చించకుండా వ్యవహరిస్తోంది అని అన్నారు ఈనేల 7,8 తేదీలలో సి అండ్ఎండి స్థాయిలో జరిగిన మీటింగ్ నందు ఉద్యోగుల సంక్షేమంలొ భాగంగా సొంత ఇంటి పథకం, వడ్డీ లేని రుణం, కార్పొరేట్ స్థాయి వైద్య



సదుపాయాలు, ఎన్1 ప్లేడే పద్దతి ఎత్తి వేయాలని, ప్రస్తుతం వున్న జనరల్ మజ్దూర్, బదిలీ వర్కర్ల పేర్లను మార్చి జనరల్ అసిస్టెంట్ గా చేయాలని, పేరేక్స్ పై ఇంకంటాక్స్ కోలిండియా మాదిరిగా సింగరేణి కార్మికులకు రీఅంబర్స్మెంట్ చేయాలని తదితర అంశాలపై యాజమాన్యంతొ పూర్తి స్థాయిలో మాట్లాడడం జరిగింది అందుకు యాజమాన్యం సానుకూలంగా స్పందించి త్వరలో పరిష్కరిస్తామని అన్నారని వారు తెలిపారు ఈ సమావేశంలో బ్రాంచ్ ఉపాద్యక్షులు దాసరి రాజారాం, కెఓసి ఫిట్ సహాయ కార్యదర్శులు షెక్ సర్వర్, బానొత్ బాలాజీ, షిఫ్ట్ ఇంచార్జిలు సద్దాత్ హుస్సేన్, కరుణ శంకర్, సామల శ్రీనివాస్, శ్యామ్ సుందర్, బాలుకుమార్, రాజ్ కుమార్, షేక్ ఇబ్రహీం, బండి సీతారాములు, కనకరాజు, వేంకటనర్సయ్య, ఉమేష్ కుమార్, అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నామా నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు



**ఇల్లెందు, మహా :** భారత రాష్ట్రసమితి ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు రాష్ట్రనాయకులు నామ నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఉమ్మడి ఖమ్మం జిల్లా భారత రాష్ట్రసమితి వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో వారి కార్యాలయం నందు పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఇల్లందు మున్సిపాలిటీ మాజీ 11వార్డు కౌన్సిలర్ జె కె శీను, తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ,టి బి జి కే ఎస్ సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షుడు ఎస్ రంగనాథ్, ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వ రరావు, ఇల్లందు మండల మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ అజ్మీర బావ్ సింగ్ నాయక్, ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, మమ్మద్ అబ్దుల్ జబ్బార్, ఇల్లందు పట్టణ కమిటీ గిన్నారపు రాజేష్, సోషల్ మీడియా యువజన నాయకులు సత్తాల హరికృష్ణ, నారపాక వసంతరావు, బజారు సత్యనారాయణ, తెలంగాణ ఉద్యమ నాయకుడు ఆదూరి రవి, ఇల్లందు పట్టణ యువజన నాయకులు లలిత్ కుమార్ పాసి, చాంద్ పాషా, ఈదుల ముత్తయ్య, వార రమేష్, సుందరగిరి శీను, ఇల్లందు మండల యువజన నాయకులు భూక్య సురేష్, ఎస్కే ఇమ్రాన్, ఎస్కే మహమ్మద్, ములగుండ్ల ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలు



**బోనకల్, మహా:** వైరా మండల పరిధిలోని గన్నవరం నుంచి నెమలి వెళ్లే రోడ్లో వాగు సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీ ఓ వ్యక్తి ఉస్మారక స్థితిలో పడి ఉన్న సంఘటన చోటు చేసుకుంది, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చిన్నబీరవల్లి గ్రామానికి చెందిన నాగేశ్వరరావు ద్విచక్ర వాహనం పై వస్తున్నాడు,వస్తున్న క్రమంలో నాగేశ్వరావుని గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనం పక్కకు దూసుకెల్లగా ఆ పక్కనే వ్యక్తి సొమ్మసిల్లి అపస్మారక స్థితిలో పడి ఉన్నారు.స్థానికులు వెంటనే 108 వాహనానికి ఫోన్ చేయగా వాహనం అక్కడకి చేరుకొని వ్యక్తిని హాస్పటల్ కు తరలించారు ,గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టి వెళ్ళిపోయి ఉండొచ్చని అక్కడివారు భావిస్తున్నారు, క్షతగాత్రుడిది బోనకల్ మండలం చిన్న బీరవల్లి గ్రామానికి చెందిన నాగేశ్వరరావు అనే వ్యక్తిగా స్థానికులు గుర్తించారు.

# తృటిలో తప్పిన పెను ప్రమాదం....!

**నేలకొండపల్లి, మహా :** రెప్పపాటు లో పెను ప్రమాదం తృటిలో తప్పింది... కారు స్కూటీని తప్పించబోయి... విద్యుత్ స్థంభం ను డీకొట్టి... పంట పొలాలకు దూసుకెళ్లింది...తీవ్రగాయాలతో బయటపడ్డారు...వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని అజయ్ తండా కు చెందిన తేజావత్ ప్రసాద్, తేజావత్ రూప్లా, గోవిందరావు లతో పాటు సూర్యాపేట కు చెందిన లింగా అనే యువకులు కారులో శనివారం, చెరువుమాధారం నుంచి అజయ్ తండా కు వస్తున్నారు. గ్రామంలోనిపాఠశాల సమీపంలోకి రాగానే ఎదురుగా ఓ స్కూటీ వస్తుంది. దానిని తప్పించే క్రమంలో విద్యుత్ స్థంభం ను డీకొట్టి... పక్కనే ఉన్న పంట పొలాలలోకి కారు దూసుకెళ్లింది. అదే సమయంలో స్థానికంగా ఉన్న గ్రామస్తులు ఘటనా స్థలం కు చేరుకుని కారులో నుంచి వారిని బయటకు తీశారు. స్థానిక ప్రభుత్వ హస్పిటల్ లో ప్రధమ చికిత్స చేయించి... మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

మహా పత్రిక
ANN తెలుగు


## ఇల్లందు పట్టణ మహిళా కాంగ్రెస్
# అధ్యక్షురాలిగా గాలి స్వరూప



**ఇల్లెందు , మహా :** ఇల్లందు పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా గాలి స్వరూప రెండోసారి ఎన్నికయ్యారు.ఈ మేరకు జిల్లా అధ్యక్షురాలు నుండి నియామక పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా స్వరూప మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు తోట దేవిప్రసన్నకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. నాకు కాంగ్రెస్ పార్టీలో ఈ పదవి వచ్చేందుకు సహకరించిన ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య,ఇల్లందు పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియెల్ ఇల్లందు మండల అధ్యక్షులు పులి సైదులు ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జాఫర్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరిలకు ధన్యవాదాలు తెలిపారు. అన్ని వేళలా నాకు పూర్తి సహాయ సహకారాలు అందించి నాకు తోడుగా వుంటూ నన్ను ముందుకు నడిపిస్తున్న మహిళా సోదరీమణులకు ఇల్లందు పట్టణ ముఖ్య నాయకులు మడుగు సాంబమూర్తి, బొల్ల సూర్యం చిల్లా శ్రీనివాస్, జెట్టి కిషోర్ కు ఇల్లందు పట్టణ 24 వార్డులో ముఖ్య నాయకులు మహిళా సోదరీమణులకు నా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాని ఆన్నారు. నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని అహర్నిశలు శ్రమించి సద్వినియోగం చేసుకుంటానని పార్టీ అభివృద్ధి కోసంపాటుపడతనని మహిళలకు అండగా ఉంటాననితెలియజేసారు.

# స్థిరమైన వినియోగ విధానాలను ప్రోత్సహించాలి


## జిల్లా పౌరసరఫరాల అధికారి, అదనపు కలెక్టర్ వేణుగోపాల్




**భద్రాద్రి కొత్తగూడెం, మహా :** ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని కలెక్టరేట్ లో జిల్లా అడిషనల్ కలెక్టర్ డి వేణుగోపాల్ సంబంధిత అధికారులు మరియు కన్స్యూమర్ వాలంటరీ ఆర్గనైజర్ తో డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి మాట్లాడుతూ, ఈ సంవత్సరం థీమ్ సానుకూల పర్యావరణ మార్పును నడిపించడంలో మరియు స్థిరమైన వినియోగ విధానాలను ప్రోత్సహించడంలో వినియోగదారుల ముఖ్యమైన పాత్రను హైలైట్ చేస్తుందని, మార్చి 15న ఏటా జరుపుకునే ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం, వినియోగదారుల హక్కుల గురించి అవగాహన పెంచడానికి , న్యాయమైన, సురక్షితమైన మరియు స్థిరమైన మార్కెట్ పద్ధతుల కోసం వాదించడానికి ఒక వేదికగా పనిచేస్తుందని, పర్యావరణ బాధ్యత వైపు ప్రపంచవ్యాప్త ప్రోత్సాహానికి అనుగుణంగా, ఈ సంవత్సరం థీమ్ పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడంలో మరియు దీర్ఘకాలిక స్థిరత్వాన్ని ప్రోత్సహించడంలో సమాచారం ఉన్న వినియోగదారుల ఎంపికల శక్తిని నొక్కి చెబుతుందని తెలిపారు. "సుస్థిర జీవనం అనేది ఒక బాధ్యత మాత్రమే కాదు, అవసరమని, పర్యావరణ అనుకూల ఉత్పత్తులను ఎంచుకోవడం, వ్యర్థాలను తగ్గించడం ,నైతిక మరియు స్థిరమైన పద్ధతులకు ప్రాధాన్యత ఇచ్చే బ్రాండ్లకు మద్దతు ఇవ్వడం ద్వారా మార్పును నడిపించే శక్తి వినియోగదారులకు ఉంది. సమిష్టి చర్య ద్వారా, మనం మరింత సమతుల్యమైన మరియు స్థితిస్థాపక భవిష్యత్తును సృష్టించగలమని తెలిపారు. వినియోగదారుల అవగాహన ప్రచారాలు* వారి కొనుగోలు నిర్ణయాల పర్యావరణ ప్రభావం గురించి వినియోగదారులకు అవగాహన కల్పించడం, పర్యావరణ అనుకూల ఉత్పత్తి ప్రదర్శనలు* స్థిరమైన ఉత్పత్తులను ప్రదర్శించడం మరియు బాధ్యతాయుతమైన వినియోగాన్ని ప్రోత్సహించడం, వర్క్ షాపులు, మరియు చర్చలతో స్థిరమైన జీవనం కోసం వినూత్న పరిష్కారాలను అన్వేషించడానికి నిపుణులు, పరిశ్రమ నాయకులు మరియు వినియోగదారులను నిమగ్నం చేయడం, వినియోగదారులు తమ పర్యావరణ పాదముద్ర గురించి మరింత స్పృహ పొందుతున్నందున, వ్యాపారాలు మరియు విధాన నిర్ణేతలు పర్యావరణ అనుకూల పద్ధతులను అవలంబించాలని మరియు వినియోగదారులకు వారి ఉత్పత్తులు మరియు సేవల స్థిరత్వం గురించి పారదర్శక సమాచారాన్ని అందించాలని కోరారు. వినియోగదారులకు జ్ఞానం మరియు స్థిరమైన ఎంపికలతో సాధికారత కల్పించడం ఆరోగ్యకరమైన గ్రహం మరియు మరింత సమాన సమాజానికి మార్గం సుగమం చేస్తుందని వినియోగదారుల ఫోరం సభ్యులు మరియు కార్యకర్తలు అభ్యర్థించారు. ఈ ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం నాడు, మన గ్రహాన్ని రక్షించే మరియు రాబోయే తరాలకు మెరుగైన భవిష్యత్తును భద్రపరిచే ఆలోచనాత్మక ఎంపికలు చేసుకోవడానికి మనమందరం కట్టుబడి ఉందామని సమావేశంలో కన్జ్యూమర్ వాలంటరీ ఆర్గనైజేషన్ సభ్యులు వినియోగ దారుల యొక్క సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కన్జ్యూమర్ వాలంటరీ ఆర్గనైజేషన్ సభ్యుల అభ్యర్ధనలన్నిటికి అడిషనల్ కలెక్టర్ , జిల్లా పౌరసరఫరాల అధికారి సానుకూలంగా స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో డ్రగ్ ఇన్స్పెక్టర్, లీగల్ మెట్రోలజీ అధికారి, డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ అధికారి , మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారి, సివిల్ సప్లయ్ డిప్యూటీ తాసిల్దార్లు మరియు కన్జ్యూమర్ వాలంటరీ ఆర్గనైజర్స్ జూలూరి రఘుమాచారి, తెలంగాణ కన్జ్యూమర్స్ అండ్ ఇన్ఫర్మేషన్ రైట్స్ అవేర్నెస్ ఫోరం కొత్తగూడెం, గూగులోతు బాలు తెలంగాణ కన్జ్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్, మహమ్మద్ రియాజ్ , తెలంగాణ కన్జ్యూమర్ ఫోరం కొత్తగూడెం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతల నిర్మాణానికి
# ప్రణాళికలు సిద్ధం చేయండి

### మున్సిపల్ ప్రత్యేక అధికారి విద్యా చందన



**ఇల్లెందు, మహా :** మున్సిపాలిటీ పరిధిలో ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,ఇల్లందు మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి విద్యా చందన కోరారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన అధికారుల సమావేశంలో విద్యాచందన పాల్గొని మాట్లాడుతూ జల శక్తి అభియాన్ పథకం కింద తక్కువ ఖర్చుతో వార్డులలో ఇంకుడు గుంతల నిర్మాణానికి అవకాశం కల్పించినందున, మొదటగా, సైడ్ కాలువల పక్కన, పబ్లిక్ స్థలాలు, సమస్యాత్మక ప్రాంతాలలో నిర్మించేందుకు అధికారులు సర్వే చేసి ప్రణాళిక సిద్ధం చేయాలని కోరారు. ఎండాకాలం దృష్టిలో పెట్టుకుని నీటి ఎద్దడి లేకుండా ప్రణాళికలు రూపొందించాలని కోరారు. నీటి సమస్య ప్రాంతాలను గుర్తించి, మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదుల రిజిస్టర్ అందుబాటులో ఉంచి వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించే విధంగా చూడాలని కోరారు. ఇంటి పన్ను వసూళ్లు వేగవంతం చేయాలని ఇప్పటి వరకు 70 శాతం మాత్రమే ఇంటి పన్ను వసూలు చేశారని, మిగిలిన 30 శాతం త్వరగా వచ్చిన పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో కమిషనర్ శ్రీకాంత్, ఏ ఈ, డి ఈ, మేనేజర్, ఏవో, ఆర్ ఐ లు పాల్గొన్నారు.

## డబ్ల్యు ఎ ఉద్యోగులకు
# అన్యువల్ ఇంక్రిమెంట్ ఆడిట్ నిర్వహణ



**భద్రాద్రి కొత్తగూడెం,మహా :** సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఎన్ సి డబ్ల్యు ఎ ఉద్యోగులకు మార్చి నెలలో అర్హతను అనుసరించి అన్యువల్ ఇంక్రిమెంట్ యొక్క బేసిక్ అప్డేషన్ కొరకు కార్పొరేట్ లోని ఆడిట్ డిపార్ట్మెంట్ వారిచే శనివారం తనిఖీ నిర్వహించారు. గతంలో ఈ ఆన్యువల్ ఇంక్రిమెంట్ ఆడిటింగ్ కార్పొరేట్ లోని కొత్తగూడెం రీజియన్ ఆఫీస్ కు వెళ్ళి ఆడిటింగ్ నిర్వహించేవారు. ఇప్పుడు ఈ ప్రక్రియను కొత్తగూడెం ఏరియా ఆడిట్ డిపార్ట్మెంట్ వారు వచ్చి ఉద్యోగుల యొక్క ఆన్యువల్ ఇంక్రిమెంట్ మార్చి నెలసరి జీతంతో రావడం కోసం ఎటువంటి జాప్యం జరగకుండా ఉండేందుకు, ఇంటర్నల్ ఆడిట్ డిపార్ట్మెంట్ కొత్తగూడెం రీజియన్ వారే వారి యొక్క బృందంతో ఈ ఆడిటింగ్ ను కొత్తగూడెం ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో కొత్తగూడెం ఏరియాలోని మైన్స్ మరియు డిపార్ట్మెంట్ లలో పనిచేసే సంబంధిత క్లారికల్ సిబ్బందిని కాన్ఫరెన్స్ హాల్ లో సమావేశపరిచి వారి యొక్క మైన్స్ మరియు డిపార్ట్మెంట్ ఉద్యోగుల అన్యువల్ ఇంక్రిమెంట్ ను ఆడిటింగ్ నిర్వహించారు. అలాగే ఆడిటింగ్ లో వ్యక్తపరిచిన సందేహాలను పరిష్కరిస్తూ తగిన సమయంలో సుమారు 1,875 మంది ఉద్యోగుల యొక్క బేసిక్ అప్డేషన్ ప్రపోజల్స్ ను ఆడిటింగ్ చేస్తున్నారు. ఇందులో 1570 మంది ఉద్యోగులు డైలీ రేటెడ్ వారు ఉండగా 305 మంది మంత్లీ రేటెడ్ ఉద్యోగులు ఉన్నారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ఆదేశానుసారం డిజిఎం (పర్సనల్) బి.శివకేశవరావు పర్యవేక్షణలో ఈ ఆడిట్ కమిటీ తనిఖీ నిర్వహించారు. ఈ సంధ్భంగా డిజిఎం (పర్సనల్) మాట్లాడుతూ, కొత్తగూడెం ఏరియా ఉద్యోగులకు అన్యువల్ ఇంక్రిమెంట్ ఆలస్యం కాకుండా త్వరితగతిన చేయడానికి ఏరియాకు వచ్చిన కొత్తగూడెం రీజియన్ ఇంటర్నల్ ఆడిట్ బృందం వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

### గిరిజనులు ఎలక్ట్రికల్ కుక్కర్ వినియోగించడం పై
## అవగాహన అవసరం



జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్..

**దమ్మపేట, మహా:** దమ్మపేట మండలం పూసుకుంట గ్రామంలో గిరిజనులకు ఎలక్ట్రికల్ కుక్కర్ వినియోగంపై కలెక్టర్ శనివారం అవగాహన కల్పించారు. గిరిజనులకు ఎలక్ట్రికల్ కుక్కర్ ఉపయోగించడంపై అవగాహన కల్పించడంలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్వయంగా కుక్కర్ పై వంట చేసి ఏ విధంగా సులువుగా వంట చేసుకోవచ్చు గిరిజనులకు చూపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గిరిజన మహిళలతో ముచ్చటించారు. ఎలక్ట్రికల్ కుక్కర్ ఉపయోగించి వంట ను సులభంగా తయారు చేయవచ్చని, మారుతున్న కాలానికి అనుగుణంగా అందుబాటులో ఉన్న అన్ని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని గిరిజనులు అభివృద్ధి చెందాలని కలెక్టర్ సూచించారు.